TGTEL/26/A0320

# భారతీయ వెలుగు


జాతీయ తెలుగు దిన పత్రిక




గురువారం మార్చి 12, 2026 | సంపుటి :01 | సంచిక :53 | రంగారెడ్డి | పేజీలు -12 | వెల-1

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా



- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ధి గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు.

2లో..

# పీఎం- కిసాన్ నిధుల కోసం ఇ-కేవైసీ చేసుకోండి..

## రైతులకు కేంద్రం విజ్ఞప్తి



దిల్లీ: పీఎం-కిసాన్ సమ్మాన్ నిధులు పొందాలంటే ఇ-కేవైసీ పూర్తి చేయాలని కేంద్రం రైతులకు సూచించింది. మార్చి 13వ తేదీన 22వ విడత నిధుల విడుదల నేపథ్యంలో కేంద్రం రైతులకు ఈ సూచన చేసింది. అవసరమైన రైతులు ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ విజ్ఞప్తి చేశారు. పీఎం కిసాన్ పోర్టల్‌లో ఇ-కేవైసీ ఎంపిక చేసుకుని ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఓటీపీ లేదా బయోమెట్రిక్ ప్రక్రియ ద్వారా దీన్ని పూర్తి చేయొచ్చు. ఈ రెండూ కాకుండా ఫేస్ అథంటికేషన్ మొబైల్ యాప్‌ను కూడా కేంద్రం తీసుకొచ్చింది.

2లో..

# 'అమ్మా.. మళ్లీ తిరిగొస్తానో లేదో':

## యూఏఈకి వెళ్లే ముందు పైలట్ మాటలు



పశ్చిమాసియాలో యుద్ధం వేళ అక్కడ చిక్కుకున్న భారతీయులను తరలించేందుకు కేంద్రం ప్రత్యేక విమాన సర్వీసులు నడుపుతోంది. ఈ రెస్క్యూ మిషన్‌లో భాగమయ్యారు 23 ఏళ్ల యువ పైలట్ దీపికా అధానా. ఉద్రిక్తతల పరిస్థితుల్లో యూఏఈ (ఖాూజు =వంఎబవ వీఱంంఱశీఅ) నుంచి భారతీయులను క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చారు. ఈ మిషన్‌కు ముందు దీపిక తన తల్లితో మాట్లాడిన మాటలు తాజాగా బయటికొచ్చాయి. తాను మళ్లీ తిరిగొస్తానో లేదోనని ఆమె తన కుటుంబానికి చెప్పారట..!

యూఏఈలో చిక్కుకున్న భారతీయులను తీసుకొచ్చేందుకు మార్చి 6న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం అక్కడకు వెళ్లింది.

2లో..

# దిల్లీలో కూటమి ఎంపీల ఆత్మీయ కలయిక.. సందడి చేసిన మంత్రి లోకేశ్



దిల్లీ: దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి నారా లోకేశ్ .. కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో సందడి చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు కూటమి ఎంపీలతోపాటు మంత్రి లోకేశ్ హాజరయ్యారు. రామ్మోహన్ నాయుడి మాతృమూర్తి ఆయన్ను ఆశీర్వదించారు. రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి ఆత్మీయంగా మాట్లాడారు. ఎంపీలందరినీ లోకేశ్ పేరుపేరునా పలకరించారు.

# తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా



**రాజ్‌భవన్‌లో తెలుగులో ప్రమాణం సిఎం రేవంత్ తదితరుల హాజరు**

తెలంగాణ నూతన గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం చేశారు.. తెలుగులో ప్రమాణం చేయడం ఆసక్తిగా మారింది. లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు హాజరయ్యారు. ముందుగా పూర్తి వందేమాతరం గేయంతో కార్యక్రమం ప్రారంభమైంది.

# అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

- ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో పైపులు దగ్ధం
- సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది



రాజధాని ప్రాంతంలో అగ్నిప్రమాదం కలకలం రేపింది. వెలగపూడి ఎన్ 9 జంక్షన్ వద్ద ఉన్న ఎల్ అండ్ టి స్టాక్ పాయింట్‌లో బుధవారం మంటలు చెలరేగాయి. అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులు ఒక్కసారిగా మంటలకు ఆహుతయ్యాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతం మొత్తం పొగతో కమ్ముకుంది. పెద్ద ఎత్తున పొగలు ఎగసిపడటం గమనించిన స్థానికులు వెంటనే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. భారీ మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా చర్యలు చేపట్టారు.్గ÷ర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. పైపులు, ఇతర సామగ్రి ఉండటంతో మంటలు అదుపు చేయడం కొంత కష్టంగా మారినట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం. అయితే భారీగా నిల్వ ఉంచిన పైపులు కాలిపోవడంతో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. మంటలు ఎలా చెలరేగాయన్నదానిపై అధికారులు విచారణ ప్రారంభించారు.

2లో..

## అగ్నిప్రమాదంపై విచారణ

**ఆదేశించిన హోంమంత్రి అనిత**



2లో..

# వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం


- డిసెంబర్ 9లో కాలనీ నిర్మాణం పూర్తి
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు మా ప్రభుత్వ లక్ష్యం
- నాలుగున్నర లక్షల ఇళ్ల నిర్మాణానికి 22,500 కోట్లు
- వెలుగుమట్ల్ బాధితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన భట్టి




కాంగ్రెస్ సర్కారు పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ ఒక్క పేద కూడా గూడు ఉండకూడదని నిర్ణయించి ఇందిరమ్మ ఇల్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూమిలో అర్హులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను భట్టి బుధవారం పంపిణీ చేశారు. మంత్రులు పొంగులేటి, తుమ్మలత కలసి ఆయన స్థల పట్టాలు అందచేశారు.

2లో..

# జగన్.. ఏపీ యువత, రాష్ట్ర అభివృద్ధిపై విద్వేషం ఎందుకు: మంత్రి లోకేశ్



అమరావతి: అభివృద్ధి వ్యతిరేక రాజకీయాలకు జగన్ మరోసారి తెరలేపారని ఏపీ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. మొదట అమరావతిని వ్యతిరేకించారన్నారు. తర్వాత విద్యుత్ ఒప్పందాలను రద్దు చేశారని చెప్పారు. ఉద్యోగాలు సృష్టించే ఐటీ అభివృద్ధి కేంద్రాలపై పిటిషన్లు వేశారని మండిపడ్డారు. విశాఖ గూగుల్ ఏఐ హబ్‌పైనా కోర్టును ఆశ్రయించిందన్నారు. జగన్‌కు ఏపీ యువత, రాష్ట్ర అభివృద్ధిపై విద్వేషం ఎందుకని ప్రశ్నించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. ఈమేరకు లోకేశ్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

TGTEL/26/A0320
BVBV భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం మార్చి 12, 2026

# సంపాదకీయం

## నితీశ్ నిష్క్రమణ సూచిస్తున్నదేమిటి?

రెండు దశాబ్దాల నాటి మాట. 2006 జనవరిలో హైదరాబాద్‌లోని బాలయోగి ఆడిటోరియంలో కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన సహచరుడు కేవీపీ రామచంద్రరావు రాత్రింబగళ్లు కష్టపడి ఈ ప్లీనరీని దిగ్విజయంగా నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ హైదరాబాద్‌లో జరిగిన ఏర్పాట్లు చూసి పొంగిపోయారు. ఇక ఆ తర్వాత జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కేవీపీకి రాజ్యసభ సీటు ఖాయమేనని ఊహాగానాలు వచ్చాయి. అభ్యర్థుల ఎంపిక సమీపిస్తున్న సమయంలో ఒక రోజు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్‌సింగ్‌ను అడిగినప్పుడు కేవీపీకే రాజ్యసభ సీటు వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. ఆ విషయం వార్తగా రాశాను. మరునాడు దిగ్విజయ్‌సింగ్‌ను మీడియా కలిసినప్పుడు 'కేవీపీకి రాజ్యసభ సీటు ఇస్తారని వార్త వచ్చింది కదా.. ఆయనకే ఇస్తున్నారా?' అని ఒక మిత్రుడు అడిగాడు. 'ఎవరు చెప్పారు మీకు.. ఇంతకీ కేవీపీ ఎవరు?' అని దిగ్విజయ్‌సింగ్ నవ్వుతూ అడిగారు. ఒక్క రోజులోనే కాంగ్రెస్ అధిష్ఠానం మూడ్ మారిపోయింది. వైఎస్ ప్రత్యర్థులు కొందరు ఢిల్లీలో అధిష్ఠానానికి లేనిపోనివి చెప్పి సోనియా మనసు మార్చేశారు. ఆ రోజుల్లో దాదాపు 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉండేది. ప్రతి చిన్న విషయానికీ వైఎస్ ఢిల్లీకి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. తన ఆత్మబంధువుకు రాజ్యసభ సీటు వచ్చేందుకు ఆయన మరో రెండేళ్లు వేచి ఉండాల్సి వచ్చింది.

వైఎస్ నాటి పరిస్థితితో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత బలవంతుడనే చెప్పాలి. నాడు వైఎస్ తన కుడిభుజంకు రాజ్యసభ సీటు అడిగిన వెంటనే ఇప్పించలేకపోయారు కాని రేవంత్ వేం నరేందర్ రెడ్డికి సీటు ఇప్పించడంలో కృతకృత్యులు కాగలిగారు. కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో విశ్వాసపాత్రుడుగా ఉన్న వైఎస్ తన సోదరుడు వివేకానందరెడ్డిని రాజీనామా చేయించి తన కుమారుడు జగన్మోహన్‌రెడ్డికి కడప సీటు ఇప్పించాలనుకున్నా అధిష్టానం అందుకు ఒప్పుకోలేదు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని మెప్పించేలా చేసుకోవడానికి వైఎస్‌కు చాలా సంవత్సరాలు పట్టింది. ఆయన చనిపోయిన తర్వాత అధిష్టానం ఆయన కుమారుడిపై కేసులు పెట్టించేందుకు కూడా వెనుకాడలేదు. కాని రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాలుగేళ్లలోపే పీసీసీ అధ్యక్షుడు కావడం, ఆ తర్వాత నాలుగేళ్లకే ముఖ్యమంత్రి కావడం, రాజ్యసభ సీటు విషయంలోనే కాదు, చాలా అంశాల్లో అధిష్ఠానం ఆయన మాటలకు తలొగ్గేలా చేసుకోవడం వెనుక విజయ రహస్యం ఏమిటి?

తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి వేం నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ఎంత రాజకీయ ప్రాముఖ్యత ఉన్నదో, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ రాజ్యసభకు పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉన్నదని చెప్పక తప్పదు. ఒకటి మారిన కాంగ్రెస్ అధికార సంస్కృతిని సూచిస్తే రెండవ పరిణామం దేశమంతటా విస్తరిస్తున్న బీజేపీ రాజకీయ అధిపత్య సంస్కృతిని ప్రతిబింబిస్తోంది. బిహార్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న, ఎన్డీఏ కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించిన నితీశ్‌కుమార్ సీఎం పదవిని వదులుకోవడంపై ఆ పార్టీ నేతలు ఇప్పటికీ దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేదు. జనతాదళ్(యు) పార్టీ అంతర్గత సమావేశాల్లో పలువురు ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించారు. నితీశ్‌కుమార్ 1 అన్నేమార్గ్ నివాసం బయట ఉన్న పార్టీ కార్యాలయాన్ని జేడీ(యూ) కార్యకర్తలు ధ్వంసం చేశారు. నితీశ్ రాజీనామా వెనుక అజ్ఞాత కుట్రదారులు ఉన్నారంటూ నినాదాలు చేశారు. నిన్నమొన్నటి వరకూ నితీశ్ కుమారుడు నిశాంత్ రాజకీయాల్లోకి వస్తారని ఎవరూ ఊహించలేదు. పైగా నితీశ్ పలు సందర్భాల్లో వారసత్వ రాజకీయాలను తీవ్రంగా విమర్శించారు. తన ఇష్టప్రకారమే రాజ్యసభకు రావాలనుకుంటున్నానని నితీశ్ ఎన్ని చెప్పినా ఆయన ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడం సహజంగా జరిగిన పరిణామం కాదని ప్రస్తుతం దేశ రాజకీయాలు నడుస్తున్నతీరు గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ అర్థమవుతోంది.

నిజానికి నితీశ్ పాట్నాను వదులుకుని ఢిల్లీకి రావడానికి అవసరమైన స్క్రిప్ట్ బీజేపీ ఎప్పటి నుంచో రచిస్తోందని తెలుస్తోంది. ఫిబ్రవరి చివరి వారంలో హోంమంత్రి అమిత్ షా సీమాంచల్ ప్రాంతంలో మూడు రోజుల పాటు జరిగిన పర్యటనలో పార్టీ నేతలతో జరిపిన కీలక చర్చల తర్వాత ఈ మేరకు నిర్ణయం జరిగిందని, మధ్యవర్తుల ద్వారా నితీశ్‌తో సంప్రదింపులు జరిపి తప్పుకోక తప్పదని తేల్చారని రాజకీయ కథనాలు వచ్చాయి. అయితే హిందీ బెల్ట్‌ను పూర్తిగా వశపరుచుకున్న భారతీయ జనతా పార్టీ బిహార్‌ను కూడా పూర్తిగా కైవశం చేసుకోవాలని ఎప్పటి నుంచో వ్యూహరచన చేస్తోంది. బిహార్‌ను పూర్తిగా సైద్ధాంతికంగా స్వాధీనం చేసుకునేందుకు బీజేపీ పావులు కదిపినందువల్లే ఈ పరిణామం జరిగిందని, తద్వారా మొత్తం ఉత్తర భారతంలో అధికార రాజకీయాలను తన పట్టులోకి తీసుకు రాగలిగిందని అనేక మంది రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 18శాతం ముస్లింలు, బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఉన్న బిహార్‌ను హిందూత్వ, జాతీయవాదం విషయంలో ప్రయోగశాలగా మార్చాలని బీజేపీ భావించడంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిణామం ఒక రకంగా రక్తరహిత తిరుగుబాటు అని అభివర్ణించినవారు కూడా ఉన్నారు. మండల్ రాజకీయాల మూలంగా బిహార్‌లో పెల్లుబుకిన సామాజిక శక్తుల్లో భాగంగా. సోషలిస్టు నేత కర్పూరీ ఠాకూర్ శిష్యులైన లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ తమను ఎవరూ విస్మరించలేని శక్తులుగా ప్రభవించారు. వెనుకబడిన వర్గాలకు ఒక గౌరవం కల్పించారు.

అద్వానీ నిర్వహించిన రామ్ రథయాత్రను లాలూప్రసాద్ అడ్డుకున్న బిహార్‌లోనే బీజేపీ అధికారంలోకి రావడానికి చారిత్రక ప్రాధాన్యత ఉన్నది. ఈ చారిత్రక ప్రాధాన్యతకు వీలుకల్పించిన నితీశ్‌కుమార్ బీజేపీ కోసం తన పదవిని వదులుకోవడం మొత్తం దేశంలో జరిగే కీలక పరిణామాలకు కూడా నాంది కావవచ్చని విశ్లేషించేవారు కూడా ఉన్నారు.

దేశంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా 1988లో వీపీసింగ్ నాయకత్వంలో ఉద్భవించిన జనతాదళ్‌కు ఒక చరిత్ర ఉన్నది. 1989లో తెలుగుదేశం భాగస్వామిగా ఉన్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో అది కీలకపాత్ర పోషించింది. 1991లో అది మూడో అతిపెద్ద పార్టీగా అవతరించింది. పీవీ అనంతరం ఢిల్లీలో యునైటెడ్ ఫ్రంట్ సర్కార్‌లో కూడా జనతాదళ్‌దే కీలక భాగస్వామ్యం. ఆ తర్వాత అది ముక్కలు చెక్కలైనా ఒడిషాలో బిజూ జనతాదళ్, కర్ణాటకలో జనతాదళ్(ఎస్), బిహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్(యూ) రూపేణా అస్తిత్వం నిలుపుకుంది. కాని ఇప్పుడు బిహార్‌లో జనతాదళ్(యూ) అధికారాన్ని బీజేపీకి అప్పగించడం మొత్తం జనతాదళ్ చరిత్రకు అంతిమ ఘట్టంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒడిషా, కర్ణాటకలో జనతాదళ్ వర్గాలు అస్తిత్వం కోల్పోయేందుకు బీజేపీ అవలంబించిన రాజకీయ వ్యూహాలు చరిత్ర పుటల్లో నమోదు అయ్యాయి. పాత జనతాదళ్‌లో భాగమైన లాలూప్రసాద్ యాదవ్ అవినీతి కేసుల్లో ఇరుక్కుని రాజకీయ విరమణ చేశారు. రాంవిలాస్ పాశ్వాన్ మరణించారు. నితీశ్ నేతృత్వంలోని జనతాదళ్(యూ) చరమఘట్టం ఇపుడే ప్రారంభమైంది.గత ఏడాది జరిగిన బిహార్ ఎన్నికలు పూర్తిగా నితీశ్ నాయకత్వంలోనే జరిగాయి. తొలుత నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ వెనుకాడినప్పటికీ తర్వాత రాజీపడాల్సి వచ్చింది. 'పచ్చీస్ సే తీస్ (2025 నుంచి 2030 వరకు), ఎక్ బార్ ఫిర్ నితీష్' అన్న నినాదంలో ఎన్నికల బరిలో ప్రవేశించారు. కాని మరో నాలుగేళ్లుండగానే, నాలుగు నెలల్లోనే నితీశ్ పాలనకు స్వస్తి పలికారు. అమిత్ షా స్వయంగా దగ్గరుండి రాజ్యసభకు నితీశ్‌తో నామినేషన్ వేయించారు.నిజానికి బీజేపీకి 2020, 2025 ఎన్నికల్లో జేడీ(యూ) కంటే ఎక్కువ సీట్లు వచ్చినప్పటికీ నితీశ్ రాజకీయ అవసరం రీత్యా ఆయననే ముఖ్యమంత్రిగా కొనసాగించింది. ఇప్పుడు తానే అధికారంలోకి రావాలని నిర్ణయించుకున్నదంటే నితీశ్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసి ఉండాలి. 2024లో ఎన్డీఏ సమావేశంలోను తన ప్రమాణ స్వీకారం తర్వాత పాట్నా విమానాశ్రయంలోనూ మోదీ కాళ్లు మొక్కేందుకు నితీశ్ ప్రయత్నించడమే ఇందుకు నిదర్శనం.

## అమరావతిలో భారీ అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి

షార్ట్ సర్క్యూట్ కారణమా లేక ఇతర కారణాల వల్లా అగ్నిప్రమాదం జరిగిందా అనే కోణంలో పరిశీలిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతానికి సమీపంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా పోలీసులు నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చే వరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడే మోహరించి చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో వెలగపూడి ప్రాంతంలో కొంతసేపు ఆందోళన వాతావరణం నెలకొంది.

## వెలుగుమట్లలో మోడల్ కాలనీ నిర్మిస్తాం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. పేదలందరికీ ఇల్లు ఉండాలనేది తమ ఆశయం అన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తుచేశారు. ఇళ్లు మంజూరు చేయడంతో పాటు.. నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయాలు చేశారు. అమాయకులను మోసం చేసి రూ.లక్షల్లో వసూలు చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ సౌకర్యం ఎందుకు కల్పించలేదని భట్టి ప్రశ్నించారు. ఇక్కడి పేదలను కొందరు మోసం చేస్తున్నారని కోర్టు చెప్పింది. మేం మానవీయ కోణంలో వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నాం. అర్హులకు స్థలంతో పాటు.. ఇంటి నిర్మాణం చేసి ఇస్తున్నాం. 412 మందిని అధికారికంగా గుర్తించి, పట్టాలు ఇచ్చి న్యాయం చేస్తున్నాం అన్నారు. ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారు. ఇకపై వీరిని ఎవరూ బెదిరించలేరు.. డబ్బు వసూలు చేయలేరు. ఇకపై వారు నిర్భయంగా బతకవచ్చు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని భట్టి విక్రమార్క చెప్పారు.వెలుగుమట్లలో పేదల కోసం మోడల్ కాలనీ నిర్మిస్తాం, దేశంలోని ఇతర రాష్ట్రాల వారు వచ్చి చూసే విధంగా మోడల్ కాలనీ నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. వెలుగుమట్లలో పేదలకు పంచగా మిగిలిన 16 ఎకరాల భూమిని తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల నిర్మాణానికి ఉపయోగిస్తాం అన్నారు. భూదాన్ భూముల్లో పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాదు కరెంటు, నీళ్లు, రోడ్లు, ఆసుపత్రి, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించండి డిసెంబర్ 9 కల్లా మోడల్ కాలనీలో ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలి అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను, ముగ్గురు మంత్రులము కలిసి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తాం డిసెంబర్ 9 కల్లా నిర్మాణం పూర్తి చేయాలి పాలు పొంగించాలి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. ఇది పేదల పక్షాన మాకు ఉన్న నిబద్ధత అన్నారు. ఇల్లు కట్టిస్తామని పది సంవత్సరాలపాటు పరిపాలించిన వారు చెప్పిన మాటలు నమ్మి చూసి చూసి పేదల కళ్ళు కాషాయని, వారు ఒక్క ఇల్లు కూడా పంపిణీ చేయలేదని తెలిపారు. అలాంటి వారికి మా ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ రాష్ట్రంలో జీవించే ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి అనేది సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ ఆలోచన అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే రాష్ట్రంలో పేదవారి కోసం నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు 22,500 కోట్లు ఒకేసారి మంజూరు చేసి చేసే చరిత్రలోనే రికార్డు సృష్టించిన ప్రభుత్వం తమది అనే డిప్యూటీ సీఎం తెలిపారు. ఇలాంటి ప్రభుత్వంపై కావాలని పేదలకు మేలు జరగవద్దని కొద్దిమంది బురద జల్లుతున్నారు అని డిప్యూటీ సీఎం ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మాఫియా వెలుగుమట్లలో పేదల నుంచి డబ్బులు వసూలు చేసింది వారికి కనీస సౌకర్యాలు లేకుండా సమాంతర వ్యవస్థను ఏర్పాటు చేసింది, పేదలు ఆత్మగౌరవంతో బతికేలా చేయాలని వెలుగుమట్లలో అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపట్టింది అన్నారు. పేదలు చట్టబద్ధంగా న్యాయబద్ధంగా ఆత్మ గౌరవంగా బతికేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం వెనుకాడదని తెలిపారు. వెలుగుమట్లలో అర్హత కలిగిన 412 మందిని గుర్తించి తన తమ భేదం లేకుండా జిల్లా పట్టాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల్లో ఉన్న 101 మంది పేదలకు వారి గ్రామాల్లో ఉన్న స్థలాల్లో ఇందిరమ్మ నిర్మాణానికి అనుమతి పత్రాలు మంజూరు చేసినట్టు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుపెట్టుకొని బతికే మాఫియా శక్తులను దరిదాపుల్లోకి రానివ్వద్దని పేదలకు, అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా చెప్పుకొని కొందరు మోసం చేసినట్లు ఆరోపించారు. ఇన్నాళ్లు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సదుపాయాలు కల్పించలేకపోయినట్లు తెలిపారు. కోర్టు తీర్పు మేరకే ఇక్కడి భూముల్లో ఉన్నవారిని కలెక్టర్ ఖాళీ చేయించాల్సి వచ్చిందన్నారు. ఖాళీ చేయించే సమయంలో పేదలపై ఒక్క లాఠీ దెబ్బ పడొద్దని చెప్పామన్నారు. భూదాన్ భూములను ఎప్పటికైనా పేదలకే ఇవ్వాలని నిర్ణయించినట్లు వివరించారు.

ఏ జిల్లా వారైనా సరే.. ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. వెలుగుమట్లలో 412 మందికి న్యాయం చేస్తున్నామన్నారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు ఇస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని.. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని అడిగారని వివరించారు. వెలుగుమట్ల భూముల విషయంలో కొందరు మొసలి కన్నీరు కార్చారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు ఇంటి పట్టాలు ఎందుకు ఇవ్వలేదు? పేదల పట్ల జాలి ఉంటే వారికి సాయం ఎందుకు చేయలేదు. మళ్లీ అధికారంలోకి వస్తామని కొందరు పగటి కలలు కంటున్నారు. పేదల కష్టాలు తెలిసిన నిజమైన ప్రజా ప్రభుత్వం మాది. వెలుగుమట్లలో అన్ని మౌలిక వసతులను కల్పిస్తాం. లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం కంటే ముందే సదుపాయాలు పూర్తి చేస్తాం' అని పొంగులేటి అన్నారు.

## తెలంగాణ గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా




మొదటిపేజీ తరువాయి

అనంతరం మంత్రులతో కలసి గవర్నర్ గ్రూప్ ఫోటో దిగారు. ఇక శివ్ ప్రతాప్ శుక్లా విషయానికి వస్తే.. ఆయన 73 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగిన నేత. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన, ఏబీవీపీ ద్వారా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు సైతం వెళ్లారు. యూపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, కేబినెట్ మంత్రిగా, కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు. 2023-2026 మధ్య హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా తెలంగాణకు విచ్చేశారు.

## పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

మొదటిపేజీ తరువాయి

అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక

ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతరం పని చేస్తుంటే ఈ అంశంలో రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. డ్రోన్ల తయారీలో దేశ యువత సాధిస్తున్న విజయాల గురించి కాంగ్రెస్ యువరాజు కి అవగాహన లేదు. కేరళ సహా అనేక రాష్ట్రాల్లోని స్టార్టప్‌లు డ్రోన్లు తయారు చేస్తున్నాయి. సంకుచిత మనస్తత్వం గలవారు ఇలాంటి దేశ ప్రగతిని చూడలేరు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి కేరళలో ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తాం. రాష్ట్రం పేరును కేరళ నుంచి కేరళంనకు మార్చినందుకు ఆనందంగా ఉంది. గత ప్రభుత్వాలు కేరళకు ఏమీ చేయలేదని మోడీ అన్నారు.

ఈ పర్యటన అనంతరం తమిళనాడులో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలకు ఆయన శంకుస్థాపన చేయనుండడంతోపాటు వివిధ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ రెండు రాష్టాల్లో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. మరికొద్ది రోజుల్లో తమిళనాడు, కేరళలతోపాటు అసోం, మేఘాలయా, పుదుచ్చేరి అసెంబ్లీలకు మార్చి నుంచి మే మాసాల మధ్య ఎన్నికల నగారా మోగనుంది. దీంతో ఆయా రాష్టాల్లో అధికారం అందుకోవాలని బీజేపీ, కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఆ క్రమంలో ప్రధాని మోదీ బుధవారం కేరళ, తమిళనాడుల్లో పర్యటిస్తున్నారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు.

## పీఎం- కిసాన్ నిధుల కోసం ఇ-కేవైసీ చేసుకోండి..

మొదటిపేజీ తరువాయి

**ఏపీ రైతుల ఖాతాల్లో రూ.6 వేలు**

పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు ఈ నెల 13న రైతుల ఖాతాలో జమ కానున్నాయి. అస్సాంలోని గువాహటిలో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీ, కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొని నిధులు విడుదల చేయనున్నారు. మూడో విడత కింద రాష్ట్రంలో 46.80 లక్షల మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.6 వేల చొప్పున మొత్తం రూ.2,808 కోట్లు అందనున్నాయి. ఇందులో పీఎం కిసాన్ కింద కేంద్రం రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేలు చొప్పున జమ చేస్తాయి.

## 'అమ్మా.. మళ్లీ తిరిగొస్తానో లేదో':

మొదటిపేజీ తరువాయి

ఆ విమానానికి పైలట్‌గా వ్యవహరించిన దీపికా అధానా నాటి అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. "వాస్తవానికి ఆ రోజు విధుల్లో మా ఫ్రెండ్ ఉండాల్సింది. కొన్ని కారణాల వల్ల చివరి నిమిషంలో ఆమె స్థానంలో డ్యూటీకి వెళ్లాల్సి వచ్చింది. అప్పుడే ఇంటికి ఫోన్ చేసి అమ్మతో మాట్లాడా. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదు.. మళ్లీ తిరిగొస్తానో రానో అని చెప్పా. కానీ, నా కుటుంబం అధైర్యపడలేదు. నన్ను ప్రోత్సహించి పంపించారు" అని ఆ పైలట్ గుర్తుచేసుకున్నారు.

నెట్‌వర్క్ పోవడంతో..

"నేను వెళ్లిన విమానంలో కెప్టెన్‌తో సహా అంతా మహిళా సిబ్బందే. మధ్యాహ్నం 2 గంటలకు మా విమానం దిల్లీ నుంచి బయలుదేరి యూఏఈలోని రాస్ అల్ ఖైమా ఎయిర్‌పోర్టుకు చేరుకున్నాం. ఉద్రిక్తతలతో ఆ సమయంలో విమానాశ్రయంలో పెద్దగా రద్దీ లేదు. 169 మంది భారతీయులను ఎక్కించుకుని మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో దిల్లీకి బయల్దేరాం. టేకాఫ్ సమయంలో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో కొన్ని క్షణాల పాటు సంబంధాలు తెగిపోయాయి. దీంతో కొంత ఆందోళనకు గురైనా మళ్లీ నెట్‌వర్క్ అందుబాటులోకి రావడంతో అంతా సర్దుకుంది. విమానం దిల్లీలో దిగగానే ప్రయాణికులందరూ మాకు కృతజ్ఞతలు తెలపడం ఎప్పటికీ మర్చిపోలేను" అంటూ నాటి పరిణామాలను దీపిక వివరించారు.

దీపిక స్వస్థలం హరియాణాలోని ఫరీదాబాద్. తండ్రి ఆర్కిటెక్ట్. తాతయ్య స్ఫూర్తితో చిన్నప్పటి నుంచే పైలట్ కావాలని కలలుకన్నారు. 2021లో కమర్షియల్ పైలట్ లైసెన్స్ అందుకున్నారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్‌లోని ఫాల్కన్ ఏవియేషన్ అకాడమీలో చేరారు. గ్రీస్, ఇస్తాంబుల్‌కు వెళ్లి ఎయిర్‌బస్ విమానాలు నడపడంలో శిక్షణ తీసుకున్నారు. 2024 నుంచి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌లో పైలట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## అగ్నిప్రమాదంపై విచారణ

మొదటిపేజీ తరువాయి




అమరావతిలోని వెలగపూడి అగ్నిప్రమాదం ఘటనపై హోంమంత్రి అనిత విచారణకు ఆదేశించారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? లేదా కుట్ర కోణం దాగి ఉందా? అనే అంశాలపై విచారణ చేపట్టాలన్నారు. ఘటనాస్థలంలో సమీప పొలం నుంచి మంట వచ్చిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు చెప్పారు. పొలంలో గడ్డి పేర్చి నిప్పుపెట్టిన ఆనవాళ్లను చూపించారు. అమరావతిలో వెలగపూడి సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన మంటలు చెలరేగి ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన ఎ÷-లాస్టిక్ పైపులు దగ్ధమయ్యాయి. భారీగా మంటలు ఎగసిపడటంతో పరిసరాల్లో దట్టంగా పొగ అలముకొంది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పేశారు. అయితే ఘటనపై అనుమానాలు రావడంతో విచారణకు ఆదేశించారు.

# వృద్ధులకు పౌష్టికాహారం, నిత్యవసర సరుకులు పంపిణీ




**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు వివిధ ఆహార పదార్థాలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. బుధవారం అనపర్తి మండలం కొప్పవరం కు చెందిన ఎలీషా రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పౌష్టికాహారం నిత్యవసర సరుకులు పంపిణీ తో పాటు నిరుపేద ఒంటరి వృద్ధురాలకు 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నల్లమిల్లి ఆదిరెడ్డి,చావలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభినందించిన కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు త్రినాథ్ రెడ్డి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/కొప్పవరం):**




ఇద్దరు పేద విద్యార్థులకు ఉచిత విద్య కల్పించడానికి కొప్పవరం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి విజయభాస్కర్ రెడ్డి,సభ్యుల సూచన మేరకు ముందుకు వచ్చిన అక్షరాస్ శ్రీరామ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్, కొప్పవరం రెడ్డి సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ కర్రి దేవీ వరప్రసాద్ రెడ్డి, శ్రీ సాయి విజ్ఞాన్ మోడల్ కాలేజ్ అధినేత డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డిని కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి అభినందించారు. వ్యక్తిగా చేయలేనిది సమిష్టి (సంఘం)గా ఉన్నప్పుడు సహాయం చేసేందుకు అవకాశం ఉంటుందని త్రినాథ్ రెడ్డి అన్నారు. కొప్పవరం రెడ్డి సంక్షేమ సంఘం ఏర్పడిన తక్కువ వ్యవధిలోనే విశేష సేవలందిస్తూ కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం నుండి ఉత్తమ రెడ్డి సేవా సంఘంగా అవార్డు పొందగలిగిందని ఈ సందర్భంగా త్రినాథ్ రెడ్డి తెలిపి కొప్పవరం రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని త్రినాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దేవి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి స్వార్థం లేకుండా మా ఊరు కోసం ఎంతో శ్రమిస్తున్న విజయ భాస్కర్ రెడ్డి కి అండగా ఉండడమే మా ఉద్దేశమని చెప్పారు. డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన ఒక విద్యార్థిని ప్రస్తుతం మార్చి నెలలో 10 వ తరగతి పరీక్షలు రాయనున్నదని కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందని మా ప్రియ మిత్రుడు కర్రి విజయభాస్కర్ రెడ్డి నా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. దీంతో విజ్ఞాన్ జూనియర్ కళాశాల, వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల ద్వారా టెన్త్ అనంతరం ఆ విద్యార్థినికి పూర్తిగా విద్యను అందించడం జరుగుతుందని విజయ భాస్కర్ రెడ్డి కి హామీ ఇచ్చినట్లు అమ్మిరెడ్డి తెలిపారు.

# "సిరసపల్లి" ఉరమాస్ స్పీచ్ తో పలు అనుమానాలు?

**- భవిష్యత్ రాజకీయాల్లో "అనపర్తి" లో ఏమి జరగబోతుంది?**

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**



ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్న ఓ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత సిరసపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకప్పుడు అనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య చక్కటి పలకరింపు,,ఆప్యాయత ఉండేవని అన్నారు.అనంతరం అనపర్తి నియోజకవర్గంలో వైసీపీ హయాంలో పాల్పడిన తప్పుడు విధానాలు ఒక్కొక్కటి వెలుగు లోకి తీసుకురావడం జరుగుతుందని హెచ్చరించారు.ఆనాడే అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ స్థలంలో మక్కులు వేయడాన్ని రాధా కృష్ణారెడ్డి వ్యతిరేకించి ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగిందని సిరసపల్లి ఉరమాస్ స్పీచ్ ఇచ్చారు.అంతేకాక జిబిఆర్ విద్యా సంస్థల చుట్టూ ఉన్న కోట్లాది రూపాయల విలువ చేసే స్థలాన్న కాస్తా కాస్తా అంటూ ఆక్రమించడం జరిగిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.ఇకనైనా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పై తప్పుడు ప్రచారం, విధానాన్ని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి విడనాడాలని సిరసపల్లి విన్నవించారు.రామకృష్ణారెడ్డి ని మీరు ఏవిధంగా ఇబ్బందులు పెట్టారో,ఏ విధంగా మాట్లాడారో గుర్తించుకోవాలని ఆ రోజు, పరిస్థితి వస్తుందని సిరసపల్లి హెచ్చరించడం గమనార్హం.ఇప్పటికే మీకు అర్థమై భవిష్యత్ ఎలా ఉంటుందో అని ఆందోళనలో ఉన్నట్టు తెలుస్తోందని అనడం విశేషం.అయితే ఎప్పుడూ లేని విధంగా ఉరమాస్ స్పీచ్,తో హెచ్చరించడం వెనుక మర్మమేమిటో అని చర్చ సాగుతోంది.

# శాంతిభద్రతలు కాపాడడంలో పోలీసుల కృషి ప్రశంసనీయం.

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**




స్థానికంగా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు ప్రశంసనీయమని దీనబంధు కాలనీ అధ్యక్షుడు మహేందర్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా మహేందర్ నాయక్ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలు నిలబెట్టడంలో పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమన్నా రూ.
ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ తమ పరిసరాల్లో కనిపించే అనుమానాస్పద వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. పోలీసులు ప్రజల మధ్య సమన్వయం పెరిగితే నేరాల నియంత్రణ సులభమవుతుందని, సమాజంలో శాంతి భద్రతలు మరింత బలపడతాయని మహేందర్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# సమస్యలను చూడ సుడిగాలి పర్యటనలు

**- సౌకర్యాల కల్పనకు సర్వదా కృషి చేస్తా**
**- మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:11,**
వికారాబాద్ పట్టణంలో ఈరోజు సుడిగాలి పర్యటన జరిపిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య పలు సమస్యలను గుర్తించినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బిజెఆర్ చౌరస్తా నుండి రామయ్య గూడ వరకు ఇటీవల శుభ్రం చేసిన ఓపెన్ డ్రైన్ ను పరిశీలించిన చైర్మన్ అనన్య, 23 వార్డు లోని ఆలంపల్లి ఈద్గా వద్ద రంజాన్ పండుగ రోజు జరిగే ప్రత్యేక ప్రార్థనల కోసం చేసే ఏర్పాట్లను పరిశీలించారు. ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆలంపల్లి



బోనమ్మగుంత దేవాలయ పరిసరాలను పరిశీలించి, ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని సూచించారు.
తదుపరి రామ్ మందిర్, అనంతగిరి రోడ్డు లోని లైబ్రరీ పక్కన ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ ను పరిశీలించి, శుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం 29 వ వార్డులోని మిషన్ కాంపౌండ్ లో ఉన్న ప్రభుత్వ గిరిజన



బాలికల వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో ఉన్న కిచెన్, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థినిలతో పాటుగా భోజన చేసి, మెను ప్రకారం ఆహార పదార్థాలు పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మెను ఫాలో కావాలని, బాలికలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ విక్రంసింహా రెడ్డి,వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది చైర్మన్ గడ్డం అనన్య తో ఉన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చ్ 11ను పునస్కరించుకొని వేడుకలు



జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి మార్చి 11 అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చ్ 11ను పునస్కరించుకొని స్థానిక డిడియస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీమతి జి. కవిత దేవి హాజరయ్యారు. న్యాయమూర్తి మాట్లాడుతూ సాంప్రదాయ పంటలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా వాటిని సరైన పద్దతిలో వినియోగించుకుని



మహిళలు ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని అలాగే కుటుంబాలను కూడ ఆరోగ్యవంతంగా ఉంచడంలో ప్రముఖపాత్ర వహించాలని అన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సూచించారు. ప్రభుత్వం కూడా మహిళలకు అన్నిరంగాల్లో అవకాశం ఇస్తుందని, వాటిని మహిళలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వృద్దుల సంరక్షణ చట్టం, బాల్య వివాహ




నిర్మూలన చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం పై క్లుప్తంగా వివరించారు. మహిళలు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంను సంప్రదించాలని, అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని సూచించారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్, డిడియస్ ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అభినందించిన కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు త్రినాథ్ రెడ్డి

**- అత్యున్నత సేవలతో "ఉత్తమ రెడ్డి" సంక్షేమ సంఘం అవార్డు**

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/కొప్పవరం):**
ఇద్దరు పేద విద్యార్థులకు ఉచిత విద్య కల్పించడానికి కొప్పవరం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి విజయభాస్కర్ రెడ్డి,సభ్యుల సూచన మేరకు ముందుకు వచ్చిన అక్షరాస్ శ్రీరామ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్, కొప్పవరం రెడ్డి సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ కర్రి దేవీ వరప్రసాద్ రెడ్డి, శ్రీ సాయి విజ్ఞాన్ మోడల్ కాలేజ్ అధినేత డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డిని కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాథ్ రెడ్డి అభినందించారు. వ్యక్తిగా చేయలేనిది సమిష్టి (సంఘం)గా ఉన్నప్పుడు సహాయం చేసేందుకు అవకాశం ఉంటుందని త్రినాథ్ రెడ్డి అన్నారు. కొప్పవరం రెడ్డి సంక్షేమ



సంఘం ఏర్పడిన తక్కువ వ్యవధిలోనే విశేష సేవలందిస్తూ కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం నుండి ఉత్తమ రెడ్డి సేవా సంఘంగా అవార్డు పొందగలిగిందని ఈ సందర్భంగా త్రినాథ్ రెడ్డి తెలిపి కొప్పవరం రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని త్రినాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా దేవి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి స్వార్థం లేకుండా మా ఊరు కోసం ఎంతో శ్రమిస్తున్న విజయ భాస్కర్ రెడ్డి కి అండగా ఉండడమే మా ఉద్దేశమని చెప్పారు. డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన ఒక విద్యార్థిని ప్రస్తుతం మార్చి నెలలో 10 వ తరగతి పరీక్షలు రాయనున్నదని కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉందని మా ప్రియ మిత్రుడు కర్రి విజయభాస్కర్ రెడ్డి నా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. దీంతో విజ్ఞాన్ జూనియర్ కళాశాల, వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల ద్వారా టెన్త్ అనంతరం ఆ విద్యార్థినికి పూర్తిగా విద్యను అందించడం జరుగుతుందని విజయ భాస్కర్ రెడ్డి కి హామీ ఇచ్చినట్లు అమ్మిరెడ్డి తెలిపారు.

# రిక్షా పుల్లర్స్ కాలనీలో ముస్లిం కుటుంబాలకు బట్టల పంపిణీ కార్యక్రమం...

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి.**
రంజాన్ మాసం పర్వదినంను పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ కాలనీలో బట్టల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ పాల్గొని ముస్లిం కుటుంబాలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దటైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం



వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరి సోదర మణులకు పండుగను ధనిక ,పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినదని, వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినదని అన్నారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయి నేనీ చంద్రకాంత్ రావు, ఎండి ఇబ్రహీమ్, దామోదర్ రెడ్డి, లింగయ్య, రాదబాయి కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు 12 న శిక్షణ తరగతులు

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/వికారాబాద్, మార్చి:11,**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 12వ తేదీన గౌలి కార్ ఫంక్షన్ హాలు లో సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లకు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు, అలాగే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు గురువారం కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతి నిధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించ నున్నామని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఒక ప్రకటన లో తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.



## రంజాన్ తొఫా ను పంపిణీ చేసిన హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి గారు

**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి మార్చి11:**
హుగ్గేల్లీ గ్రామంలో బుధవారం మైనార్టీలకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న తోఫా కిట్లను హుగ్గేల్లీ గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ.విమల శ్రీనివాస్ రెడ్డి తన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి ఏనుముల రెవంత్ రెడ్డి ముస్లిం మైనార్టీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం మార్చి 12, 2026

# వెలుగుమట్ల భూదాన్ భూమి బాధితులకు తక్షణ న్యాయం చేయాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం**

భారతీయ వెలుగు,ఖమ్మం, మార్చి 11: ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ భూముల సమస్యతో ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణ న్యాయం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. భూదాన్ భూమి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు కొనసాగుతున్న నిరవధిక నిరాహార దీక్షలో పాల్గొంటున్న కల్వకుంట్ల కవిత గారికి సంఘీభావం తెలుపుతూ ఆయన మాట్లాడారు.



ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, ఖమ్మం పట్టణానికి సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో ఉన్న భూదాన్ భూముల్లో సుమారు 600 కుటుంబాలు సంవత్సరాలుగా నివసిస్తూ తమ కష్టార్జిత ధనంతో ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. భూములపై స్పష్టమైన పరిష్కారం ఇవ్వాల్సిన ప్రభుత్వ అధికారులు సమస్యను దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

భూదాన్ ఉద్యమం ద్వారా పేదలకు ఇవ్వాల్సిన భూములు పేదల జీవనాధారంగా మారాల్సింది పోయి, రికార్డుల గందరగోళం మరియు అధికారుల నిర్లక్ష్యంతో వివాదాల కేంద్రంగా మారడం విచారకరమని పేర్కొన్నారు. భూముల విలువలు పెరిగిన తరువాత మాత్రమే ప్రభుత్వం అక్రమ ఆక్రమణల పేరుతో చర్యలు తీసుకోవడం ప్రజలలో అనుమానాలు రేకెత్తిస్తున్నదని ఆయన అన్నారు.

ఇటీవల నిర్వహించిన భారీ ఎత్తున కూల్చివేత చర్యల వల్ల సుమారు 600 కుటుంబాలు, దాదాపు 3000 మంది ప్రజలు ఒక్కసారిగా గూడు కోల్పోయి రోడ్డునపడ్డారని సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. పేదల జీవితకాల పొదుపులతో నిర్మించిన ఇళ్లు ఒక్కరోజులో కూల్చివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ముందస్తు పునరావాసం కల్పించకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రభుత్వ పరిపాలనా వైఫల్యాన్ని సూచిస్తుందని విమర్శించారు.

ప్రభుత్వం తర్వాత సర్వేలు చేస్తామని, ఇండిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రకటించడం సరిపోదని, ముందుగా బాధిత కుటుంబాలకు తక్షణ పునరావాసం కల్పించి, భూదాన్ భూములపై స్పష్టమైన విధానం ప్రకటించాలని సత్యం డిమాండ్ చేశారు. మధ్యవర్తుల మోసాలకు గురైన పేదలపై చర్యలు కాకుండా, అలాంటి అక్రమాల వెనుక ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

వెలుగుమట్ల ఘటన తెలంగాణలో భూసంబంధిత పరిపాలనలో ఉన్న లోపాలను బయటపెట్టిందని ఆయన పేర్కొన్నారు. పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన కోరారు.

భూమి కోసం పోరాడుతున్న వెలుగుమట్ల బాధిత కుటుంబాలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని గుజ్జ సత్యం స్పష్టం చేశారు. ప్రభుత్వం బాధితుల సమస్యలను సానుభూతితో పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తిరుమలపై అనకొండలను పంపిస్తున్న జగన్

**– ఆదిశేషుడి ముందు అనకొండలు ఏమీ చేయలేవు**
**– ఆనాడే పరకామణి చోరీ కేసును ఎందుకు తొక్కి పెట్టారు**
**– కమీషన్లు తీసుకోలేదని కాణిపాకంలో ప్రమాణం చేస్తారా**
**– మాజీ టిటిడి ఛైర్మన్ భూమనకు భానుప్రకాశ్ సవాల్**

తాడేపల్లి ఆదేవాలతో తిరుమలపై అసత్య ప్రచారాలకు పాల్పడతున్నారని, తిరుమలను లక్ష్యంగా చేసుకుని వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిలో ఉన్న జగన్.. ఏడుకొండలపైకి అనకొండలను పంపిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్ని అనకొండలు వచ్చినా ఆదిశేషుడి ముందు తోక ఆడించలేరని మండిపడ్డారు. 11 నెలల క్రితం జరిగిన ఘటనను నిన్న జరిగినట్లుగా కరుణాకర్ రెడ్డి నానా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. పరకామణిలో చోరీకి యత్నించినప్పుడు పెంచలయ్య అనే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని మేం జైలుకు పంపాం. గతంలో రవికుమార్ దొరికితే మీరేం చేశారు? వాటాలు పంచుకుంది మీరు కాదా? విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ ద్వారా రవికుమార్ విజువల్స్‌ను మాయం చేసింది మీరు కాదా? శ్రీవారి హుండీలో కానుకలు పడకుండా వైకాపా కుట్ర చేస్తోంది' అని భానుప్రకాష్‌రెడ్డి అన్నారు. తిరుమల పరకామణి చోరీ కేసుపై

ఆనాడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నాటి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిపై బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ రోజు సాక్షి పత్రికలోనూ ఈ వార్త ప్రచురితమైందని తెలిపారు. అయితే ఇప్పుడు దాన్ని కొత్తగా జరిగినట్టు పెద్ద అక్షరాల్లో వార్తలు రాయడం వెనుక తిరుమల హుండీకి కానుకలు రాకుండా చేసే కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. 2023, జూన్ 13న భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా ఉన్నప్పుడు శివశంకర్ అనే విజిలెన్స్ అధికారి.. భక్తుల నుంచి దొంగతనం చేసిన దొంగను ఆలయంలో పట్టుకున్నారని తెలిపారు. ఆ దొంగ నుంచి శివశంకర్ డబ్బులు కొట్టేశారని భాను ప్రకాశ్ రెడ్డి ఆరోపించారు. అతన్ని ప్యారెంట్ డిపార్ట్‌మెంట్‌కు పంపి కరుణాకర్ రెడ్డి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రవికుమార్ ఇష్యూలో సాక్ష్యాలను తారుమారు చేయడంలో శివశంకర్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. హుండీలో దొంగతనం చేసిన రవికుమార్‌తో చెట్టుకింద పంచాయితీ చేసి భాగాలు పంచుకున్నారని వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో అవినీతి జరగలేదని తడిబట్టలతో తాను కాణిపాకంలో ప్రమాణం చేస్తానని.. కమీషన్లు తీసుకోలేదని ప్రమాణం చేస్తావా? అని భూమన కరుణాకర్‌రెడ్డికి సవాల్ విసిరారు. తన పార్టీకి తాను ఏమిటో తెలుసన్నారు. నెయ్యి కొరత ఉందని తిరుమలను టార్గెట్ చేసి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. వారు ప్రింట్ చేసిన భగవద్గీత ముందు మాటలో 'మాట తప్పని.. మడమ తిప్పని' అని రాసుకున్నారని.. కానీ కంటెంట్ లేని లక్షల పుస్తకాలు గోదాముల్లో పడి ఉన్నాయని సెటైర్ విసిరారు. టీటీడీపై చేసే రాజకీయ ఆరోపణలకు టీటీడీ ఈవో సమాధానం చెప్పాల్సిన పని లేదన్నారు. టీటీడీకి ఉన్న క్రెడిబిలిటీని దెబ్బతీయడానికి తాడేపల్లి ప్యాలెస్ అనకొండలను వదులుతోందని ఆరోపించారు. తిరుమలలో ఆదిశేషుడు ఉన్నారని.. వారి ముందు ఈ అనకొండలు ఏమీ చేయలేవని భాను ప్రకాశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతేడాది జనవరి 11న పరకామణిలో విధులు నిర్వర్తిస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెంచలయ్య 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు యత్నించినప్పుడు తితిదే విజిలెన్స్, సెక్యూరిటీ అప్రమత్తంగా వ్యవహరించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు చెప్పింది. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు తెలిపింది. ఈ ఘటనను వక్రీకరించి పరకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగినట్లు, రూ.కోట్ల విలువైన బంగారం మాయమైనట్లు ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారమని ప్రకటనలో పేర్కొంది.

# స్త్రీ లేని సృష్టి, జీవం ప్రపంచాన్ని ఊహించడం అసాధ్యం: ఎమ్మెల్యే "నల్లమిల్లి"



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి):**

మహిళను గౌరవించే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందనేది ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఒప్పుకునే సత్యమని స్త్రీ లేనిదే సృష్టి,జీవం లేదని స్త్రీ లేని ప్రపంచాన్ని మనం ఊహించలేమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం బిక్కవోలు మండలం కొమరిపాలెం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిజెపి మహిళా మోర్చా జాతీయ కమిటీ మేరకు ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో

ఎమ్మెల్యే నల్లమిల్లి ఆధ్వర్యంలో తూ.గో.జిల్లా పార్టీ మహిళా మోర్చ, కూటమి ప్రభుత్వం పోషణ కార్యక్రమంలో భాగంగా సిరి ధాన్యాలతో చేసిన పోషక ఆహార స్టాల్స్ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మహిళా మోర్చ అధ్యక్షురాలు నిషిధ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ అభివృద్ధి, సామాజికంగా చివరకు ఆపరేషన్ సింధూర వంటి యుద్ధం లో కూడా మహిళలు ప్రధాన పాత్ర పోషించడం జరుగుతుందన్నారు.మహిళలకు భారతదేశంలో కూడా ఓటు హక్కు ఉండేది కాదని స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఓటు హక్కు కల్పించారని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.ఇంకా పలు విషయాలు ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రస్తావించారు.అనంతరం మహిళామణులను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర సత్కరించారు.

# సంక్షేమం,అభివృద్ధికి సమతుల్య ప్రాధాన్యత: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి/రంగంపేట):**

సంక్షేమ పథకాలు,మౌలిక వసతుల అభివృద్ధికి సమతుల్య ప్రాధాన్యం ఇస్తూ ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర వృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం.

రంగంపేట మండలం సింగంపల్లి లో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించే కాజ్ వే నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లాపురం అశోక్ పార్తివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వడ్డేపల్లి...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి మల్లాపురం నరేష్ తండ్రి మల్లాపురం అశోక్ బుధవారం స్వర్గస్తులైన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నరేష్ నివాసానికి వెళ్లి అశోక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాజేశ్వరరావు అశోక్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ నరేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అశోక్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఈ దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం కలగాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు కంచి మహేందర్ యాదవ్, సతీష్ గౌడ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బిలో శ్రీ మీనాక్షి కేఫ్ రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కె పి హెచ్ బి రోడ్ నెంబర్ 2 దగ్గర మీనాక్షి కేఫ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణా రావు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు మందాడి శ్రీనివాస్, ముద్దం నరసింహ యాదవ్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసంపై చర్చ

**– విపక్ష నేతను మాట్లాడకుండా అడ్డుకున్నారన్న రాహుల్**
**– స్పీకర్‌ను అవమానించినా భరించారన్న రవిశంకర్ ప్రసాద్**

పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత మాట్లాడకుండా స్పీకర్ ఓం బిర్లా అనేక సార్లు అడ్డుకున్నారని కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ చర్చ ప్రజాస్వామ్యం అన్నారు. పదే పదే స్పీకర్ ఓం బిర్లా తనను మాట్లాడకుండా అడ్డుకున్నారని.. లోక్‌సభ అనేది దేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పారు. ప్రతిపక్ష నాయకుడిని మాట్లాడటానికి అనుమతించలేదని రాహుల్ గాంధీ అనగానే? బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కలుగజేసుకుని.. ఎప్పుడూ? ఎప్పుడూ? ఎప్పుడూ అని అడిగారు. ప్రధాని మోడీ, స్పీకర్ కుర్చీని విపక్ష సభ్యులు చాలాసార్లు చుట్టుముట్టారని, కాగితాలు విసిరారని రవిశంకర్ ప్రసాద్ అన్నారు. కానీ స్పీకర్ ఎప్పుడూ నవ్వుతూనే ఉన్నారని పేర్కొన్నారు. స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలనే తీర్మానంపై లోక్‌సభలో చర్చ సాగుతోంది. రవిశంకర్ ప్రసాద్ బుధవారం చర్చను ప్రారంభించారు. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల్లో స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం చర్చకు రావడం ఇది రెండోసారి మాత్రమే అని అన్నారు. 'స్పీకర్ వైఖరి, అవిశ్వాసాన్ని సాధనంగా ఉపయోగించకూడదు. డాక్టర్ అంబేద్కర్‌ను ఉటంకిస్తూ స్పీకర్‌కు గౌరవం ఉందని.. సభకు జవాబుదారీగా ఉంటారు. ఈ సభ అనేక ఒడిదుడుకులను చూసింది. ప్రతిసారీ పార్లమెంటు కొత్త ఎత్తులకు చేరుకుంది. ఈ సభలోనే 11 మంది ఎంపీలు బహిష్కరించబడ్డారు. అత్యవసర పరిస్థితి విధించబడిన బాధాకరమైన క్షణం కూడా ఉంది. ఈ సభ తన ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని ఆరు సంవత్సరాలకు పొడిగించింది. నిన్న అక్కడి నుంచే హక్కుల గురించి చాలా చర్చ జరిగింది. వాజ్‌పేయి, అద్వానీ, మధు దండవతే లేదా చంద్రశేఖర్ అందరూ జైలులో ఉన్నారు.

# క్లాసికల్ సింగర్ మాళవిక ఆనంద్ కు సత్కారం




**భారతీయ వెలుగు, హైదరాబాద్,మార్చి 11:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బర్కత్ పుర ప్రాంతానికి చెందిన ప్రముఖ క్లాసికల్ సింగర్ కుమారి మాళవిక ఆనంద్ ను రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి సతిమణి, ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ జి.సరోజ వివేక్ అభినందించి సత్కరించారు. ఆధ్యాత్మిక పాటలతో సంగీత ప్రియులను కట్టిపడేస్తూ దేశ, విదేశాల్లో 700లకు పైగా సాంస్కృతిక ప్రదర్శనల్లో మాళవిక ఆనంద్ పాల్గొన్నారు. 9ఏళ్ల వయసులోనే తెలుగు, హిందీ, కన్నడ, తమిళ్ 17 కీర్తనలతో 'శ్రీహరి సంకీర్తనలు' పేరిట అల్బమ్ రూపొందించి అరుదైన రికార్డును సొంతం చేసుకున్న ఘనత మాళవిక ఆనంద్. 2008 సంవత్సరంలో సీడీని రూపొందించిన నాటి నుంచి నేటి వరకు అనేక భాషల్లో పాటలు పాడి పలు ప్రపంచ రికార్డుల్లో తన పేరును నమోదు చేసుకున్నారు. తన ప్రతిభతో 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ' లో మాళవిక పేరు తెచ్చుకుంది. తన గానామృంతంతో సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుని అందరిచేత ప్రశంసలు అందుకుంటోంది. కార్యక్రమంలో కెఎం భారతి, వసంత, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లపై గ్యాస్ సరఫరా ఎఫెక్ట్

మిడిల్ ఈస్ట్‌లో యుద్ధ ప్రభావం హైదరాబాద్‌లోని హాస్టల్స్‌పై పడింది. ఇరాన్–ఇజ్రాయెల్ ఉద్రిక్తతల మధ్య గ్యాస్ సంక్షోభం వాటిల్లిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుత హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా తగ్గింది. ఐటీ కారిడార్‌లో గ్యాస్ సరఫరా తగ్గడంతో ఫుడ్ ఐటమ్స్ తగ్గించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలవడంతో హాస్టల్ యాజమాన్యాలు ఆందోళనలో ఉన్నాయి.. ఈ అంశంపై హాస్టల్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందించారు. కమర్షియల్ గ్యాస్ సరఫరా నిలిచిందని.. కావల్సినంత గ్యాస్ సరఫరా లేదన్నారు.. ప్రస్తుతం నగరంలో పదకొండు వేల హాస్టల్స్ ఉన్నాయని.. లక్షల మంది హాస్టల్స్‌లో ఉన్నారన్నారు.. ఎడ్యుకేషన్.. హాస్పిటల్‌కు సంబంధించిన హాస్టల్స్‌కు గ్యాస్ సరఫరా చేస్తున్నారని చెప్పారు.. 'కమర్షియల్ గ్యాస్ ఇవ్వకుంటే.. డొమెస్టిక్ గ్యాస్ రోజుకి ఒకటైన ఇవ్వాలని కోరారు.. అధికారులతో మాట్లాడాం.. రెస్పాన్స్ లేదు.. గ్యాస్ ఎక్కువగా కన్సంప్షన్ అయ్యే ఫుడ్ ఐటమ్స్ తగ్గిస్తున్నాం..

# నిధుల విడుదలపై శ్వేత పత్రం విడుదల చేయాలి



జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్

**భారతీయ వెలుగు, హైదరాబాద్, మార్చి 11:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల పరిపాలనలో ఎవరెవరికి ఎంత నిధులు ఖర్చు చేశారు పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడ లోని బీసీ మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు రూ.70వేల కోట్లు ఇచ్చి, విద్యార్థుల ఫీజుల కోసం రూ.7వేల కోట్లు ఇవ్వరా అని ప్రశ్నించారు. పీజుల రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగార్చాలని చూస్తే ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. తాము అధికారంలోకి రాగానే ఫీజులకు బకాయిలను విడుదల చేస్తామని, బీసీ విద్యార్థుల పూర్తి ఫీజులను చెల్లిస్తామని, ఐదు లక్షల రూపాయలతో ప్రతి విద్యార్థికి విద్యార్థి బరోసా కార్డులను అందజేస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా నేటి వరకు అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. కార్యక్రమంలో భూషణ్ భాస్కర్, పి.కృష్ణ. ముత్యాలరావు, డాక్టర్ ప్రశాంత్ నిమ్ కర్, సత్యపాల్ సింగ్, ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం మార్చి 12, 2026

# మత సామరస్యానికి ప్రత్యేకగా రంజాన్ వేడుకలు

- జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు  ప్రశాంత్ కుమార్ (దిలీప్)
- ముస్లిం సోదరులందరికీ రంజాన్ పవిత్ర మాస శుభాకాంక్షలు
- జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్




**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట: మార్చి 11**




జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సొడమల్ల యోహాన్ ఆధ్వర్యంలో ముస్లిం పాత్రికేయులకు అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న  తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కో కన్వీనర్ కుడితాడి బాబురావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు  పంతాటి రవీందర్  జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంత్, పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్, హాజరై వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని అన్నారు. రంజాన్ మాసంలో సూర్యాస్తమయం తర్వాత ముస్లింలు తమ రోజా (ఉపవాసం) విరమించే భోజనాన్ని “ఇఫ్తార్” అని పోస్తారు ఇది రోజంతా ఆకలి, దప్పులతో గడిపిన తర్వాత తీసుకునే ప్రధాన ఆహారం సాధారణంగా ఖర్జూరాలు, నీటితో ఉపవాసం మొదలుపెట్టి, కుటుంబం, బంధు మిత్రులతో కలిసి ఇఫ్తార్‌ను ఆనందంగా జరుపుకుంటారు. ఈ రంజన్ మాసం మొత్తం రోజా ఉండే ముస్లిం సోదర,సోదరీమణులను ఆ అల్లా చల్లగా చూడాలని జమ్మికుంట పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ ఎఫ్ జిల్లా కార్యదర్శి కుడతాడి బాపూరావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంతాటి రవీందర్ ,హుజరాబాద్ నియోజకవర్గం కార్యదర్శులు, ఏబూసి సంపత్, భూపతి సంతోష్, ఆరికెల్ల భానుచందర్, దొడ్డె రాజేంద్రప్రసాద్, కందుకూరి రాజు, బడుగు రవికుమార్, ఎమ్ ఏ రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# టీస్టాల్ తొలగింపుతో రోడ్డున పడ్డ కుటుంబం

జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివాదాస్పద నిర్ణయంతో ఓ నిరుపేద దళిత కుటుంబం రోడ్డున పడింది. వివరాల్లోకి వెళ్తే..ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరైన వనిత టీ స్టాల్,(÷ఎజీనితిబిరజీ బి।జీ బబిజ్గీ÷) మిల్క్ పార్లర్‌ను జిల్లా కలెక్టరేట్ ఎదురుగా పూర్వ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రారంభించారు. కాగా, దీనిని తొలగించాలంటూ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు జారీ చేయడంతో వనిత టీ స్టాల్‌ను మున్సిపల్ అధికారులు తొలగించారు. సీపీఎం నాయకులు అడ్డుపడినప్పటికి అధికారులు అక్కడ నంచి టీస్టాల్‌ను తొలగించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# విరిగిన విమాన ల్యాండింగ్ గేర్

**– రన్‌వేపై థాయి విమానానికి తప్పిన ముప్పు**

సాంకేతిక సమస్య, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా తరచూ విమాన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల మహారాష్ట్రలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ తో సహా ఐదుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇది ఇలా ఉంటే.. తాజాగా హైదరాబాద్ నుంచి బయలుదేరిన విమానంకి పెను ప్రమాదం తప్పింది.హైదరాబాద్ నుంచి థాయిలాండ్ బయల్దేరిన ఎయిరిండియా విమానానికి (బోయింగ్ 737) ప్రమాదం తప్పింది. బుధవారం ఫుకెట్ ఎయిర్ ఫోర్టులో ల్యాండ్ అయిన వెంటనే నోస్ వీల్ (ఫ్రంట్ ల్యాండింగ్ గేర్) ఊడిపోయింది. దీంతో విమానం రన్ వే నుంచి పక్కకు జారింది. వెనుక టైర్ కూడా పేలిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానం తక్కువ వేగంతో ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ విమానంలో ఉన్న 133 మంది ప్రయాణికులు క్షేమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# కేంద్రమాజీమంత్రి కావూరి మృతి

## అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణం

**– కావూరి మృతిపై చంద్రబాబు తదితరుల సంతాపం**

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. కావూరి సాంబశివరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. ఎంపిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. మన్మోమన్ కేబినేట్‌లో మంత్రిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కావూరి మరణం రాజకీయ రంగానికి తీరని లోటుగా పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేశ్, పలువురు నేతలు కావూరి సాంబశివరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కావూరి సాంబశివరావు మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు  తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి అత్యంత బాధాకరమని తెలిపారు. మచిలీపట్నం, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచి, కేంద్రమంత్రిగా పనిచేసిన కావూరి సాంబశివరావు మరణం తీరని లోటని పేర్కొన్నారు. రాజకీయ, వ్యాపార రంగంలో కావూరిది ప్రత్యేక ముద్ర అని కొనియాడారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు. కావూరి సాంబశివరావు మృతి పట్ల కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

# మెదక్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్నినిర్వహించిన జిల్లా పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్

**భారతీయ వెలుగు వెల్దుర్తి  మాసాయిపేట ప్రతినిధి మార్చ్ 11**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోనిభారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్  ఆధ్వర్యంలో నర్సాపూర్ అసెంబ్లీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు గారు నిన్న మెదక్ జిల్లాకు ఎంపీ లాడ్స్ ద్వారా 2.40 లక్షల రూపాయలను సీసీ రోడ్డు ఇతర గ్రామ అభివృద్ధి పనుల కోసం విధులను కేటాయించడం జరిగింది. అందులోని భాగంగా చాలా గ్రామాలలో అంగన్వాడి భవనాలు, మహిళా భవనాలు, స్కూల్ కాంపౌండ్ వాల్కు నీటి కొరత ఉన్న చోట బోర్ల కోసం కూడా నిధులను మంజూరు చేయడం జరిగింది. మెదక్ జిల్లా అభివృద్ధి కోసం నిధులు ఇచ్చినందుకు గాను  ఎంపీ రఘునందన్ రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు మీడియా సమావేశం ద్వారా భారతీయ జనతా పార్టీ తరపున అందరం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసని సురేష్ ఓబిసి  మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు





రమేష్ గౌడ్  జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ మండల అధ్యక్షులు నీలి నగేష్ పడిగే దాసు పెద్దపులి రవి నగేష్ గౌడ్ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మదాస్ రాణి జిల్లా నాయకులు మండల ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొనడం జరిగిందని వారు తెలియజేశారు నేడు కేంద్ర ప్రభుత్వం పరిపాలనతోనే భారత దేశంలోని ప్రతి ఒక్క రాష్ట్రంలోని ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిన నరేంద్ర మోడీ ప్రభుత్వ పరిపాలన ఎంతో సజావుగా సాగుతుందని ప్రపంచ దేశాలలోని భారతదేశం గర్వించుకునే విధంగా భారతదేశాన్ని ఎంతో అభివృద్ధి పథంలోకి తీసుకు వెళు_న్న భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి భారతదేశ ప్రజలు ఎంతో ఆయనకు రుణపడి ఉన్నామని గతంలో ఎటువంటి ప్రధానమంత్రి చేయలేని భారత దేశంలో అభివృద్ధి పనులు చేసిన ఏకైక ప్రధానమంత్రి అంటే నరేంద్ర మోడీ అని వారు తెలియజేశారు మునుముందు కూడా రానున్న రోజుల్లో నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగితేనే భారత దేశం ఎంతో భావితరాల భవిష్యత్తు ఉంటుందని భారతీయ జనతా పార్టీ భారత దేశంలోని ప్రతి రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను అందరికీ తెలియజేసి మరింత తమ రాష్ట్రాన్ని కాకుండా జిల్లాలను గ్రామాలను అభివృద్ధి చేసుకునే విధంగా అందరం కృషి చేయాలని వారు తెలియజేశారు

# వంట గ్యాస్ పై వస్తున్న కథనాల స్పందించిన  కౌన్సిలర్ పేరోజ్

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని వార్డు కౌన్సిలర్ ఫెరోజ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా కృషి చేస్తానని, వార్డులో అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, వార్డు అభివృద్ధి తన ముఖ్య లక్ష్యమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనిచేస్తానని తెలిపారు.

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలు, తాగునీటి సరఫరా వంటి అనేక అంశాలపై ప్రజల నుంచి వస్తున్న అభ్యర్థనలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఫెరోజ్ అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నా పెద్దా సమస్యలను పట్టించుకొని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజల సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.

ప్రతి ఇంటికి మౌలిక సదుపాయాలు చేరేలా చూడటం తన బాధ్యతగా భావిస్తున్నానని, వార్డు ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు. ప్రజలు ఎలాంటి సమస్య ఎదురైనా సంకోచించకుండా తనను సంప్రదించాలని సూచించారు. వార్డులో పారిశుధ్య కార్యక్రమాలు, చెత్త



సేకరణ, డ్రైనేజీ శుభ్రత వంటి అంశాల్లో కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ అధికారులతో సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

ఇదిలా ఉండగా, ఇటీవల వంట గ్యాస్ పై కొన్ని కథనాలు ప్రచారంలోకి రావడంతో ప్రజల్లో కొంత గందరగోళం నెలకొన్న నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ దీనిపై స్పష్టతనిచ్చింది. వంట గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి సమస్య లేదని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న కొన్ని వార్తలు పూర్తిగా అపోహలేనని, గ్యాస్ సరఫరా యథావిధిగా కొనసాగుతోందని పేర్కొన్నారు.ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా సక్రమంగా కొనసాగుతుందని, ఎక్కడా కొరత లేదని పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. గ్యాస్ పంపిణీ సంస్థలు, డీలర్ల ద్వారా ప్రజలకు అవసరమైన సిలిండర్లు నిరంతరం అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. ప్రజలు భయపడకుండా తమకు అవసరమైనప్పుడు గ్యాస్ సిలిండర్లు తీసుకోవచ్చని సూచించారు.కొంతమంది తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి సమాచారాన్ని నమ్మకుండా అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని పౌరసరఫరాల శాఖ ప్రజలకు సూచించింది. ప్రభుత్వం ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అధికారులు తెలిపారు.

ఇకపై కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వంట గ్యాస్ సరఫరా సజావుగా కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని, ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించాలని పౌరసరఫరాల శాఖ సూచించింది.

అదేవిధంగా వార్డు అభివృద్ధి విషయంలో ప్రజలు తమ సూచనలు, అభిప్రాయాలు తెలియజేస్తే వాటిని పరిగణలోకి తీసుకుని మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని వార్డు కౌన్సిలర్ ఫెరోజ్ తెలిపారు. ప్రజల సహకారంతో 7వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

# అనారోగ్య కారణాల వల్ల వ్యక్తి ఆత్మహత్య  చేసుకొని మృతి

**భారతీయ వెలుగు ప్రతినిధి**
**ఇల్లందకుంట మార్చి 11**

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోయిని వెంకటేష్ (25) తండ్రి రాజమల్లు, వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నాడు. గ్రామంలో సాధారణ వ్యవసాయ కూలీగా పనిచేస్తూ భార్యతో కలిసి జీవనం గడుపుతున్నాడు. అయితే గత కొంతకాలంగా వెంకటేష్ తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెన్నునొప్పి కారణంగా సాధారణంగా



చేసే వ్యవసాయ పనులు కూడా చేయలేకపోతుండడంతో కుటుంబ పరిస్థితుల గురించి తీవ్రంగా ఆలోచిస్తూ మానసికంగా కలత చెందుతున్నట్లు తెలిసింది. దీంతో ఆయన తరచూ నిశ్శబ్దంగా ఉండేవాడని గ్రామస్తులు పేర్కొన్నారు.

ఈ క్రమంలో బుధవారం (11-03-2026) ఉదయం సుమారు 10:30 గంటల ప్రాంతంలో తన ఇంటి వద్ద ఉన్న రేకుల షెడ్‌లో తాడుతో ఉరి వేసుకుని మృతిచెందినట్లు సమాచారం. ఘటన జరిగిన సమయంలో ఇంటి వద్ద కుటుంబ సభ్యులు గమనించకపోవడంతో కొంతసేపటి తర్వాత విషయం బయటపడింది. కుటుంబ సభ్యులు గమనించి స్థానికులకు సమాచారం అందించగా గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

ఈ ఘటనపై మృతుడి భార్య ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు వెల్లడించారు. వెంకటేష్ మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామస్తులు కూడా ఈ ఘటన పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# అలరించిన కృష్ణవేణి విద్యాసంస్థల ఫేర్వెల్ డే..







**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 11:**

గోదావరిఖనిలోని కృష్ణవేణి విద్యాసంస్థలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోల వేడుక, బోన్ వెయాజ్  దేను స్థానిక బృందావన్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డికి కృష్ణవేణి విద్యాసంస్థల ప్రధాన ఉపాధ్యాయులు రాజిరెడ్డి (ఎం.కె.టి.ఎస్), సత్యనారాయణ (అడ్డగుంటపల్లి), సిరాజ్ బేగ్ (ఎన్టి.పి.సి), శైలజ (అయాన్), అకాడమిక్ ప్రిన్సిపాల్ రామకృష్ణ స్వాగతం పలికారు. కార్యక్రమాన్ని ముందుగా దీప ప్రార్థనతో ప్రారంభించారు. ఫేర్వెల్ డే ప్రాముఖ్యత గురించి పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పదోతరగతి వీడ్కోలు సమావేశము విద్యార్థులకు ఎంతో ముఖ్యమైనదని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు తన చిన్ననాటి స్మృతిలను గుర్తు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులు తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించి దీవెనలు తీసుకన్నారు. తదనంతరం విద్యార్థులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలను

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం మార్చి 12, 2026

# వ్యవసాయ అనుబంధ అంశాలపై రైతులకు శిక్షణ కార్యక్రమం

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట:మార్చి 11**
వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ ) బిటిటి హుజురాబాద్ వారి ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం వావిలాల గ్రామ రైతులకు వ్యవసాయ అనుబంధ అంశాలపై అవగాహన కల్పించే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సహజ వ్యవసాయం, పంటల దిగుబడి పెంపు, నేల ఆరోగ్యం పరిరక్షణ వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంటకు చెందిన శాస్త్రవేత్త డా. మహేష్ మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి పంట సాగు విధానం ద్వారా రైతులు మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. సాధారణ సాగు పద్ధతిలో ఎకరానికి 5 నుండి 6 వేల మొక్కలు మాత్రమే ఉండగా, అధిక సాంద్రత పద్ధతిలో 20 నుండి 23 వేల మొక్కలు ఉండేలా సాగు చేయవచ్చని చెప్పారు. మ్యాపిక్వైట్స్ క్లోరైడ్ అనే గ్రోత్ రెగ్యులేటర్ వినియోగం వల్ల పత్తి పంటలో మొక్కల పెరుగుదల నియంత్రణతో పాటు మంచి దిగుబడులు సాధ్యమవుతాయని వివరించారు. ఈ విధానాన్ని పాటించడం ద్వారా ఎకరానికి సుమారు 10 నుండి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి పొందవచ్చని పేర్కొన్నారు.

ఇక రైతులు రెండవ పంటగా మొక్కజొన్న సాగు చేయదలచినపుడు డిసెంబర్ నెల చివరి వరకు పత్తి పంటను తీసివేయవచ్చని సూచించారు. జమ్మికుంటలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని రైతులు సందర్శించి నేచురల్ మరియు ఆర్గానిక్ ఫార్మింగ్ విధానాలను ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చని తెలిపారు. అలాగే బయో రిసోర్స్ సెంటర్ లో పంటలకు వచ్చే







కీటకాలను సహజ పద్ధతిలో నియంత్రించే కషాయాల తయారీ గురించి రైతులకు శిక్షణ ఇస్తున్నామని, వాటిని వినియోగించడం ద్వారా పంట ఆరోగ్యం, నేల ఆరోగ్యం మాత్రమే కాకుండా మనుషుల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని వివరించారు.

ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి భూమిరెడ్డి మాట్లాడుతూ రైతులు నేల ఆరోగ్యం పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పంటకాలానికి ముందుగా పచ్చిరొట్టె ఎరువులైన జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పంటలను సాగు చేసి పూత దశలో నేలలో కలపడం ద్వారా నేల సారాన్ని పెంచుకోవచ్చని చెప్పారు.

అలాగే రైతులు జీవన ఎరువులైన అజోస్పైరిలం, ఫాస్ఫరస్ సొల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా, పొటాషియం మోబిలైజింగ్ బ్యాక్టీరియా వంటి సహజ జీవ ఉత్పత్తులను ఉపయోగించడం ద్వారా కృత్రిమ ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. పంటల సంరక్షణ కోసం పంచగవ్య, దశపత్రి కషాయం, వేపకషాయం వంటి సహజ పదార్థాలను వినియోగించడం వల్ల పంటలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు.

మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ పంటలకు వచ్చే శిలీంద్ర వ్యాధులను నివారించేందుకు ట్రైకోడెర్మా విరిడీ, సుడోమోనాస్ వంటి జీవ నియంత్రణ మందులను ఉపయోగించాలని సూచించారు. అదేవిధంగా వేపనూనె స్ప్రే చేయడం వల్ల పంటలకు వచ్చే కీటకాలను నియంత్రించడంలో మంచి ఫలితాలు లభిస్తాయని చెప్పారు.

వావిలాల గ్రామపంచాయతీ సర్పంచ్ అర్జున్ మాట్లాడుతూ రైతులు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని నూతన సాంకేతికతలను అనుసరించి వ్యవసాయంలో ముందుకు సాగాలని కోరారు. పంట సాగులో కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించి కంపోస్ట్ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయాన్ని కృత్రిమ రసాయనాలపై ఆధారపడకుండా ప్రకృతి ఆధారిత పదార్థాలతో సాగు చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ ) రాజేష్, గ్రామ ఉపసర్పంచ్ సతీష్, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లారం అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన, గర్భిణీలకు శ్రీమంతాలు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమంతో పాటు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య, సూపర్వైజర్ ఆదేశాల మేరకు మల్లారం సర్పంచ్ అర్పితా రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన చేయడంతో పాటు గర్భిణీ స్త్రీలకు సంప్రదాయ పద్ధతిలో శ్రీమంతాలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం శారద, ఏఎన్ఎం పద్మ, కవిత, అంగన్వాడి టీచర్ ఉమారాణి, ఏఎల్ఎంఎస్సీ కమిటీ ఛైర్మన్ అక్షిత, వార్డు సభ్యులు సుజాత, వసుందర, ఆశా వర్కర్ సరోజనతో పాటు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# గల్ఫ్‌కు పంపిస్తామని మోసం చేసిన ఇద్దరి అరెస్ట్

**– వేములవాడ రూరల్ ఎస్సై చల్లా వెంకట్రాజం**




**భారతీయ వెలుగు ప్రతినిధి, వేములవాడ**
వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన గుగులోతు రవిని గల్ఫ్ దేశానికి పంపిస్తామని చెప్పి మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ రూరల్ ఎస్సై చల్లా వెంకట్రాజం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా శ్రీకృష్ణ ట్రావెల్స్‌కు చెందిన దండుగుల మల్లేశం, పల్లపు నాంపెల్లి రవి వద్ద నుంచి రూ.3 లక్షలు తీసుకుని గల్ఫ్ దేశంలో చెప్పిన పని కాకుండా వేరే పనిలో పెట్టినట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి మోసం జరిగినట్లు నిర్ధారించి ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించండి

**– ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయండి**
**– మేయర్ కోలగని శ్రీనివాస్ కు బిఎంఎస్ నేతల వినతి.**

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 11**
కరీంనగర్ నగరంలోని వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని ,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ బుధవారం రోజున భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు .

ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, ప్రధాన రహదారులు, మున్సిపల్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో



కూరగాయలు, చిరు సామాగ్రిని విక్రాయిస్తు జీవనోపాధిని పొందుతున్నామని తరచూ మున్సిపల్ సిబ్బంది,ట్రాఫిక్ పోలీసులు తమ సామాగ్రిని జప్తు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు

కలెక్టర్ బంగ్లా ఎదురుగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేసి, వెంటనే అందుబాటులోకి తీసుకురావాలిని దీనివల్ల వ్యాపారులకు శాశ్వత వేదిక లభిస్తుందిని కోరారు

డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వీధి వ్యాపారులను వేధిస్తున్నారని, సామాగ్రిని జప్తు చేస్తున్నారని వ్యాపారుల పట్ల కఠినంగా వ్యవహరించడం మానుకోవాలని కోరారు. మార్కెట్ అందుబాటులోకి వచ్చే వరకు వీధి వ్యాపారులు ప్రశాంతంగా వ్యాపారం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, స్ట్రీట్ వెండార్స్ నాయకులు ఆకుల తిరుపతి, నక్క అరుణ్, రమణయ్య, శ్రీనివాస్, మంజుల తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ కీలకం




**– రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ పోలీసులతో పాటు ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం కూడా కీలక పాత్ర పోషిస్తోందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. సాయుధ దళాల వార్షిక మోబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో భాగంగా పరేడ్ మైదానంలో నిర్వహించిన సమీకరణ కవాతుకు ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. వార్షిక మోబిలైజేషన్ శిక్షణలో భాగంగా ఆర్మ్స్ డ్రిల్, లాఠీ డ్రిల్, ఫుట్ డ్రిల్, మాబ్ ఆపరేషన్, ఫైరింగ్, నాకబంది, వీఐపీ బందోబస్త్ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఫైరింగ్‌లో బి. శ్రీనివాస్ మొదటి స్థానం, జి. వెంకటేష్ రెండో స్థానం, ఏ. ప్రియాంక మూడో స్థానం సాధించగా, రాత పరీక్షలో మనోజ్ కుమార్ మొదటి స్థానం, బి. శ్రీనివాస్ రెండో స్థానం, డి. ప్రియాంక మూడో స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐలు, ఎస్.ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరామ విద్యానికేతన్ 44వ వార్షికోత్సవం









**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని మార్చి 11:**
గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ 44వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సూర్యదేవర వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ విచ్చేసిన 58 డివిజన్ కార్పొరేటర్ మేకల సమ్మయ్య 44 సంవత్సరాలుగా అన్ని రంగాల్లో రాణిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న గురువులకు పేరెంట్స్ సహకరించి పిల్లలను క్రమశిక్షణతో పెంచాలని కోరారు జిల్లా గౌరవ అధ్యక్షులు అంజరెడ్డి, ట్రస్మా అధ్యక్షులు సమ్మారావు, సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, నేషనల్ యూత్ ప్రాజెక్టు అధ్యక్షులు యాదవ రాజు పాల్గొన్నారు. పాఠశాల హెచ్ఎం జ్యోతి మాట్లాడుతూ 44 సంవత్సరాలుగా పాఠశాలను పాఠశాలను దిగ్విజయంగా నడుపుతూ గోదావరిఖనిలోనే సీనియర్ పాఠశాలలో ఉన్న గోదావరిఖనిలోనే సీనియర్ పాఠశాలగా ఉన్న శ్రీరామ విద్యానికేతన్ 50 సంవత్సరములు వరకు ముందుకు సాగాలని గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకోవాలని దీనికి పేరెంట్స్ సహకరించాలని కోరారు గైడ్స్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ స్థాయిలో 19 వ అధ్యాయం లక్నోలో జరిగిన లక్నోలో జరిగిన 19వ జాతీయ జంబోరీలో పాల్గొన్న విద్యార్థులను సన్మానించారు. పాఠశాల పోషకులు ఆటలు పోటీల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని బహుమతులు సాధించారు. విద్యార్థుల డాన్సులు పలువురిని అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా పాఠశాల డాన్స్ మాస్టర్ ఇబ్రహీం, 58వ డివిజన్ కార్పొరేటర్ సమ్మయ్యను స్కూల్ పక్షాన యాజమాన్యం, అతిథులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, పోషకులు. అధిక సంఖ్యలో పోషకులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ పట్టణంలోని పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. చదువులో మెరుగైన ప్రతిభ కనబర్చి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేశం, రాజు, రవీందర్, కోటేశ్వర్, బాలకృష్ణ, సలాం, హమీద్, జ్యోతి, శిరోమణి, శ్రీలత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌టీయూ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**-- ఎస్‌టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్**

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మర్చి 11**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ కనగర్తి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎస్‌టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులు వాణి, సంజన, శ్రుతకీర్తి అలాగే సి.ఆర్.పీ వనితలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మహిళలు విద్యా రంగంలో చేస్తున్న సేవలను కొనియాడుతూ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి



మాట్లాడుతూ సమాజంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని పేర్కొన్నారు. ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో అక్కడ సుఖసంతోషాలు, శాంతి నెలకొంటాయని అన్నారు. ఒక మహిళ విద్యావంతురాలైతే కుటుంబాన్ని మాత్రమే కాదు సమాజాన్నే మారుస్తుందని తెలిపారు. మహిళల పాత్ర సమాజ అభివృద్ధిలో ఎంతో కీలకమని వివరించారు.

ఎస్‌టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సనాతన ధర్మంలో స్త్రీకి ప్రత్యేకమైన స్థానం ఉందని తెలిపారు. మనం ఎవరినైనా ఆహ్వానించేటప్పుడు 'శ్రీమతి' అని గౌరవప్రదంగా సంభోదిస్తామని, అలాగే దేవతలను స్మరించేటప్పుడు కూడా రాధాకృష్ణులు, లక్ష్మీ నరసింహస్వామి, సీతారాములు వంటి పేర్లతో స్త్రీకి ముందుగా ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఇది మన సంస్కృతిలో స్త్రీకి ఉన్న గౌరవాన్ని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, పవన్ ప్రసాద్, కుమారస్వామి, రిటైర్డ్ ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొని మహిళా ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయంగా, ఉత్సాహభరితంగా కొనసాగింది.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం మార్చి 12, 2026

# 72 గంటలు విధులు బహిష్కరించిన సెస్ ఉద్యోగులు, కార్మికులు

## - సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

**భారతీయ వెలుగు ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల**



సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం 72 గంటలు విధులు బహిష్కరిస్తూ బుధవారం సెస్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ అన్ని క్యాడర్లలో ఉద్యోగులకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్ ( విఈడబ్ల్యూ)గా పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఇచ్చిన కారుణ్య నియామకాలను వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. అలాగే ఫిక్స్ ట్రావెలింగ్ అలవెన్స్ పునరుద్ధరించడంతో పాటు ప్రతి ఉద్యోగికి రక్షణ పరికరాలు అందించాలని, అసిస్టెంట్ హెల్పర్ పేరును జేఎల్ఎంగా మార్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. ఈశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి, జిల్లా అధ్యక్షులు కర్నాల అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాసరెడ్డి, పిట్టల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ.

**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 11**





కరీంనగర్ నగరంలోని వావిలాల పల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పిల్లలమర్రి దత్త రవితేజ, వైష్ణవి, లక్ష్మి చరణ్వి హైదరాబాద్ సౌజన్యంతో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే .జ్యోతి లక్ష్మి చేతుల మీదుగా స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఏ. మమతా ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హుడుప్ప ఆధ్వర్యంలో ఆదిరెడ్డి కి సన్మానం



**భారతీయ వెలుగు– భీమదేవరపల్లి:**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఎస్ ఆర్ కే పాఠశాల కరస్పాండెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి ని హుడుప్ప( అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆదిరెడ్డి ప్రవేటు పాఠశాలల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా సన్మానం చేసినట్లు ప్రవేటు పాఠశాలల జిల్లా కమిటీ సభ్యులు సబర్మతి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ పాఠశాలల ప్రతినిధులు దస్తరి ఉమామహేశ్వర్, అచ్చ అశోక్, బేరే యాదగిరి, చెప్పియాల గోపాల్ రెడ్డి, కొండబత్తిని రాజేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో స్వచ్ఛ భారత్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో బుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది పాల్గొని ఆసుపత్రి ఆవరణతో పాటు లోపలి వార్డులను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్లు, హెడ్ నర్సులు, నర్సింగ్ సూపరింటెండెంట్లతో పాటు వైద్యులు డా.రవీందర్, డా, పెంచలయ్య, డా,చారి, డా, రాజశ్రీ, డా, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో వైద్యులు అవగాహన కల్పించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని వారు తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్ కు అంగన్వాడీ టీచర్ల సన్మానం

**- సమస్యల పరిష్కారానికి చైర్మన్ పుల్కం రాజు హామీ**

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ మున్సిపల్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన పుల్కం రాజును మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలు, వసతుల కొరత వంటి అంశాలను టీచర్లు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ పుల్కం రాజు అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని, టీచర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని పలువురు అంగన్వాడీ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు మహాగర్జనకు హరీశ్ రావు మద్దతు

## - సభకు హరీశ్ ను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రం అందజేసిన రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు

**భారతీయ వెలుగు–హైదరాబాద్:**
అన్న దాతల కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,ఓసి ల కార్పొరేషన్ లకు పాలకమండళ్ళు ఏర్పాటుచేసి 3 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28 న ఓసి ఐకాస, రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లక్ష మంది తో కరీంనగర్ లో నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర స్థాయి రైతు మహాగర్జన సమరభేరి కి రాష్ట్ర మాజీ మంత్రి సిద్ధిపేట శాసన సభ్యుడు తన్నీరు హరీశ్ రావు గారిని బుధవారం నేడు హైదరాబాద్ లోని వారి నివాసంలో రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు నాయకుల తో కలిసి రైతు మహాగర్జన ఏర్పాట్ల గురించి హరీశ్ రావుకు వివరించి సమావేశానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రం రామారావు అందజేశారు.
సభకు తమ సంపూర్ణ మద్దతు పలుకుతున్నట్లు తాను స్వయంగా సభకు హాజరవుతానని హరీశ్ రావు ప్రకటించి రైతు మహాగర్జన సమర భేరి సభ పోస్టర్ ను రామారావు తో కలిసి హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు మాట్లాడుతూ... పార్టీల కతీతంగా నాయకులను స్వయంగా కలిసి



సభకు ఆహ్వాన పత్రికలను అందజేసి అందరి మద్దతు కూడగడ్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో రైతు భరోసా నిధులు తక్షణమే విడుదల చేయాలని లేకుంటే 16 వ తేదీన ఓసి ఐకాస రైతు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేలాది మంది అన్నదాతల తో కలిసి అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతులకు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతులను అవహేళన చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకునే సిఎం రేవంత్ సర్కార్ అన్నదాతల సంక్షేమం పై నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. 50 ఏళ్లు దాటిన ప్రతి రైతుకు నెలకు ఆరు వేల పెన్షన్ మంజూరు చేయాలని, రైతు భీమా వయో పరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, రైతులకు అన్ని విభాగాల్లో 20 లక్షల ఉచిత వైద్యసౌకర్యం ఏర్పాటుకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం తో వ్యవసాయ రంగాన్ని అనుసంధానం చేయాలని
రైతుకు గిట్టుబాటు ధర నిర్ణయించే రైతు ల భాగస్వామ్యంతో ఉండే రైతు చట్టం తీవాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28 న లక్ష మంది తో కరీంనగర్ లో రాష్ట్ర స్థాయి రైతుల మహాగర్జన సమర భేరి సభ ను నిర్వహిస్తున్నామని అన్ని పార్టీల వారిని ఆహ్వానిస్తున్నామని పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పోలాడి రామారావు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసి ఐకాస రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నదిపెల్లి వెంకటేశ్వర్ రావు , రైతు ప్రజాసంఘాల రాష్ట్ర కన్వీనర్ నవీన్ రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు చకిలం రమణయ్య, నర్సయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల సుందరీకరణను పట్టించుకోని రేవంత్ సర్కార్ -- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం :మీర్పేట్, మార్చ్ 11 /భారతీయ వెలుగు ప్రతినిధి.**
హైడ్రా చేపట్టిన చెరువులు మాత్రమే కాదు... అన్ని చెరువులను కూడా సుందరీకరణ చేయాలి మహేశ్వరం నియోజకవర్గంలోని జి.హెచ్.ఎం.సీ పరిధిలో ఉన్న మంత్రాల చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి హైడ్రా చేపట్టిన చెరువుల సుందరీకరణ బాగుందని చెప్పడం మంచిదేనని, అయితే మిగతా చెరువులను కూడా అదే విధంగా అభివృద్ధి చేసి సుందరీకరణ చేయాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు హయాంలో వందలాది చెరువులు అభివృద్ధి చేసి సుందరీకరణ చేసినప్పటికీ ప్రస్తుతం సరైన నిర్వహణ లేక చెరువుల్లో గడ్డి, గుర్రపు డెక్కన్ పెరిగిపోవడంతో శానిటేషన్ సరిగా లేక అస్తవ్యస్తంగా మారిందన్నారు.ప్రతిరోజూ వందలాది మంది వాకర్స్ వచ్చే మంత్రాల చెరువు వద్ద దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెరువు వద్ద వాకర్స్‌తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేసినప్పటికీ





గడిచిన రెండు సంవత్సరాలుగా సరైన నిర్వహణ లేకపోవడంతో ఓపెన్ జిమ్ పరికరాలు పాడైపోతున్నాయని, చిల్డ్రన్స్ పార్క్ వంటి సదుపాయాలు కూడా మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.ఇప్పటికైనా జి.హెచ్.ఎం.సి అధికారులు స్పందించి ముఖ్యంగా మంత్రాల చెరువులో ఉన్న గుర్రపు డెక్కన్ తొలగించి చెరువును శుభ్రపరచాలని, అలాగే ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు చేపట్టి ఫాగింగ్ నిర్వహించి దోమల బెడదను తగ్గించాలని డిమాండ్ చేశారు.చెరువు నిర్వహణ బాధ్యతను శాశ్వతంగా ఒక సంస్థ లేదా బాధ్యత గల వ్యక్తికి అప్పగించాలని సూచించారు. అదేవిధంగా మిగిలిన అభివృద్ధి పనులు నాసిరకంగా జరుగుతున్నాయని పేర్కొంటూ, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. టాయిలెట్ల నిర్మాణం, పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు వంటి వాటికి స్థలం చూపించామని, ఆ పనులను కూడా త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ స్పందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో డీఈ, సానిటేషన్ సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీర్పేట్,జిల్లెలగూడ ప్రాంత వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులపై అవగాహన లేకుండా మాట్లాడుతున్న ముఖ్యమంత్రి -- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







**మహేశ్వరం: మీర్పేట్, మార్చి 11 / భారతీయ వెలుగు ప్రతినిధి.**
మహేశ్వరం నియోజకవర్గంలోని జి.హెచ్.ఎం.సి మీర్పేట్ ప్రాంతంలో ఈరోజు తెల్లవారుజామున 5 గంటలకు పారిశుద్ధ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖపై పూర్తి అవగాహన లేకుండా పారిశుద్ధ కార్మికులపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.
మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు సుమారు 4 వేల చెత్త ఆటోలు అందించడంతో పాటు సంవత్సరానికి రెండుసార్లు వేతనాలు పెంచి, వారి ఆరోగ్యం కోసం అనేక సదుపాయాలు కల్పించామని గుర్తుచేశారు.కరోనా కష్టకాలంలో మనమంతా ఇళ్లలో ఉండగా ప్రజల ఆరోగ్యం, శుభ్రత కోసం రోడ్లపై పనిచేసింది పారిశుద్ధ కార్మికులేనని, వారి సేవలను ఎప్పటికీ మరచిపోవద్దని ముఖ్యమంత్రికి హితవు పలికారు.
అలాగే పారిశుద్ధ కార్మికులకు గడిచిన రెండు సంవత్సరాలుగా పీఎఫ్ డబ్బులు జమ కావడం లేదని, ఇన్సూరెన్స్ సౌకర్యం లేకపోవడం తో పాటు అవసరమైన భద్రతా సామగ్రి కూడా సరిగా అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.
ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ GHMC డీసీ సరస్వతి, ఇతర అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట పాఠశాలలో ఘనంగా పదవ తరగతి వీడ్కోలు సమావేశం

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట మర్చి 11**
కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది. చిన్నతరగతి విద్యార్థులు తమ సీనియర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భావోద్వేగంగా వీడ్కోలు పలికారు.
ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ, తమకు పాఠశాలలో ఉపాధ్యాయులు అందించిన బోధన ఎంతో ఉపయుక్తంగా ఉందని,





ప్రతి ఉపాధ్యాయుడు తమ తమ విషయాలను ఎంతో స్పష్టంగా బోధించి పరీక్షలకు సిద్ధం అయ్యేలా మార్గనిర్దేశం చేశారని తెలిపారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తామని, మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించేందుకు కృషి చేస్తామని విద్యార్థులు తెలిపారు.
పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజీమ్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుతూ రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదివితే తప్పకుండా మంచి ర్యాంకులు సాధించగలరని చెప్పారు. పాఠశాలకు మంచి ప్రతిష్ఠ తీసుకురావాలని విద్యార్థులకు ఆకాంక్షించారు.
కార్యక్రమంలో విద్యార్థులు పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలతో సభను ఉత్సాహభరితంగా మార్చారు. ఒకరినొకరు స్మృతులు గుర్తు చేసుకుంటూ ఆనందంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు తమ సీనియర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో మంచి స్థాయికి చేరాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజీమ్, ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమ్మిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, లావణ్య, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి, దేవేందర్, స్రవంతి, పరమేశ్వర్, వనిత, తిరుమలతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పలు వార్డులు సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 11**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) స్థానిక ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు 8వ, 9వ, 11వ వార్డులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లోని కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను దగ్గరగా విని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజాపాలన కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని చైర్మన్ పేర్కొన్నారు.

ఈ పర్యటనలో కౌన్సిలర్లు కోలుగురి సురేష్, పొనగంటి రాము, పొనగంటి విష్ణువర్ధన్ పాల్గొని తమ తమ వార్డుల్లో ఉన్న సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు.





వర్షాకాలంలో మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల సమస్య పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

11వ వార్డులో ప్రధానంగా నల్లా నీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక ప్రజలు వివరించారు. కొన్ని కాలనీలకు తాగునీరు సరైన సమయానికి రాకపోవడం వల్ల ప్రజలు తాగునీటి కోసం



ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. దీనిపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే పైప్ లైన్ల మరమ్మతులు చేయించి ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.

అదేవిధంగా 9వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద సీసీ రోడ్డు లేకపోవడం వల్ల చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, స్థానిక మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు తెలిపారు. వర్షాకాలంలో అక్కడ బురద ఎక్కువగా ఉండడం వల్ల అంగన్వాడీ కేంద్రానికి రావడం కూడా కష్టమవుతోందని వారు పేర్కొన్నారు. ఈ సమస్యపై స్పందించిన చైర్మన్ త్వరలోనే సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. చిన్నారుల భద్రత, ఆరోగ్యం దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాల వద్ద మౌలిక వసతులు మెరుగుపరచడం చాలా అవసరమని ఆయన అన్నారు.

8వ వార్డులో ప్రధానంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని స్థానిక నివాసితులు వివరించారు. కాలనీల్లో మురుగు నీరు సరిగా వెళ్లకపోవడం వల్ల దుర్వాసన వస్తోందని, దోమలు పెరుగుతున్నాయని ప్రజలు తెలిపారు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ సంబంధిత అధికారులతో కలిసి అక్కడి పరిస్థితులను పరిశీలించి వెంటనే డ్రైనేజీ శుభ్రపరిచే పనులు చేపట్టాలని, అవసరమైన చోట్ల కొత్త డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి తక్షణమే పరిష్కారం చూపించడం ద్వారా మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సహకారం ఉంటే అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేయగలమని అన్నారు.


అలాగే మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులను మెరుగుపరచడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చైర్మన్ తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీటీఎస్ రాజ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, ఏఈ వికాస్, శ్రీకాంత్, సంబంధిత వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, కాలనీ నివాసితులు తదితరులు పాల్గొన్నారు.


## బోగస్ ఓట్లు తొలగించాల్సిన బిఎల్ఓనే మూడు అడ్రస్సులతో ఓటు నమోదు...


**– తన కుమారుడి ఓట్లు కూడా రెండు చోట్ల నమోదు చేసినట్టు ఆరోపణలు**
**– జమ్మికుంట మున్సిపాలిటీ 7వ వార్డులో ఓటర్ జాబితాపై తీవ్ర వివాదం**











**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట మార్చి 11**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో ఓటర్ జాబితా వ్యవహారం ప్రస్తుతం తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటుహక్కును కాపాడాల్సిన బాధ్యత ఉన్న బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్ఓ)గానే విధులు నిర్వహిస్తున్న మహిళ తన స్వంత ఓటునే ఒకే వార్డులో మూడు వేర్వేరు చిరునామాలతో నమోదు చేసుకున్నట్టు ఆరోపణలు వినిపించడం స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది. అంతేకాకుండా ఆమె కుమారుడి ఓట్లు కూడా రెండు వేర్వేరు చోట్ల నమోదు చేసినట్టు సమాచారం బయటకు రావడంతో ఈ వ్యవహారం మరింత వివాదాస్పదంగా మారింది.

వివరాల్లోకి వెళ్తే, మహిళా సంఘాల ఆర్పీగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సదరు మహిళ జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు బూత్ లెవెల్ ఆఫీసర్గా పనిచేస్తున్నారు. ఓటర్ జాబితాను పరిశీలించి బోగస్ ఓట్లు ఉంటే వాటిని గుర్తించి తొలగించడం, కొత్తగా ఓటు హక్కు పొందే వారి పేర్లను చేర్చడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, చిరునామా మార్పులు చేయడం వంటి కీలక బాధ్యతలు బిఎల్ఓలపై ఉంటాయి. అలాంటి కీలక బాధ్యతలు నిర్వహించాల్సిన వ్యక్తే నిబంధనలను అతిక్రమిస్తూ తన స్వంత ఓటును మూడు చోట్ల నమోదు చేసుకున్నట్టు ఆరోపణలు రావడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీసింది.

ఒకే వ్యక్తి పేరుతో మూడు వేర్వేరు అడ్రసుల్లో ఓటు నమోదు కావడం వెనుక అసలు కారణం ఏమిటని వార్డు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలి. అయితే ఒకే వ్యక్తి పేరు మూడు చోట్ల ఉండటం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఇదే కాకుండా సదరు మహిళ తన కుమారుడి ఓటును కూడా రెండు వేర్వేరు అడ్రసుల్లో నమోదు చేయించిందనే ఆరోపణలు వినిపించడం మరింత చర్చకు దారి తీస్తోంది.

ఇదిలా ఉండగా 7వ వార్డులో మరికొంతమంది వ్యక్తుల పేర్లు కూడా రెండు చోట్ల నమోదు అయినట్టు సమాచారం వెలుగులోకి వస్తోంది. అయితే బోగస్ ఓట్లను గుర్తించి తొలగించాల్సిన బాధ్యత ఉన్న బిఎల్ఓ ఈ విషయాలను గుర్తించలేకపోయారా? లేక కావాలనే పట్టించుకోలేదా? అన్న అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. దీనితో ఈ వ్యవహారం మరింత వివాదాస్పదంగా మారింది.

ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న వ్యక్తే ఇలాంటి చర్యలకు పాల్పడటం సరైనది కాదని వారు విమర్శిస్తున్నారు. “కంచె చేను మేస్తే రైతు ఏం చేయాలి” అన్నట్టు పరిస్థితి మారిందని వారు వ్యాఖ్యానిస్తున్నారు.

అదేవిధంగా ఈ వ్యవహారంలో ఉన్నతాధికారులను బురిడీ కొట్టించారా? లేక అధికారుల అండదండలతోనే ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయా? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాల్సిన సమయంలో ఇలాంటి సంఘటనలు వెలుగులోకి రావడం ప్రజాస్వామ్యంపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని వార్డు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ ఘటనపై వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలికి తీయాలని ప్రజలు కోరుతున్నారు. ఓటుహక్కును అపహాస్యం చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సదరు మహిళను మహిళా సంఘాల ఆర్పీ మరియు బూత్ లెవెల్ ఆఫీసర్ విధుల నుండి తక్షణమే తప్పించాలని స్థానికులు కోరుతున్నారు.

లేనిపక్షంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో మరింత పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి ఉండాలంటే బాధ్యతలు నిర్వర్తించే అధికారులపై కూడా కఠిన పర్యవేక్షణ అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

## ఎస్ టి యు ఆధ్వర్యంలో మహిళ ఉపాధ్యాయునిలకు ఘనంగా సన్మానం-

– ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్



**భారతీయ వెలుగు కరీంనగర్ మార్చి 11**
మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని జెడ్పిహెచ్ఎస్ కనగర్తి పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయునులు వాణి,సంజన, శ్రుతకీర్తి , సి ఆర్ పి వనిత లను ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సాన కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ సుఖసంతోషాలు కలుగుతాయని, ఒక స్త్రీ విద్య వంతురాలు ఐతే ఇంటిని , సమాజాన్ని మార్చే శక్తి కలిగి వుంటుందని పేర్కొనడం జరిగింది .సాన కిషన్ మాట్లాడుతూ మన సనాతన ధర్మంలో స్త్రీకి ప్రత్యేక స్థానం ఉందని మనం ఎవరినైనా ఆహ్వానించేటప్పుడు శ్రీమతి శ్రీ అని రాస్తామని, అదేవిధంగా మనం దేవతలను కొలిచేటపుడు రాధాకృష్ణులు, లక్ష్మీ నరసింహస్వామి,సీతారాములు అని ప్రస్తావిస్తాం అని తెలిపారు. స్త్రీని గౌరవించడం మన అందరి బాధ్యత అని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్ , పవన్ ప్రసాద్ , కుమార స్వామి , రిటైర్డ్ ఉపాధ్యాయులు, రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికురాలు గుండె పోటుతో మృతి పలువురు సంతాపం




**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట**
జమ్మికుంట డిసి ఎంఎస్ కాంప్లెక్స్ లో కిరాయికి ఉంటూ బీడీ కార్మికులుగా పనిచేసుకుంటూ జీవనం గడుపుతున్న భార్యాభర్తలు దీకొండ నిర్మల భర్త దీకొండ సత్యనారాయణకి ఇద్దరు కొడుకులు ఒక కూతురు

నిన్న మరిది కొడుకు పెళ్లి ఎంతో గ్రాండ్గా జరిగింది బంధువులతో అందరితో కలుపుగొలుగ మెదుగుతూ అందరి నాలుకలో మెదిగిన మంచిగా ఉన్న రోజు రాత్రికి రాత్రే స్ట్రోక్ వయసు 54 సంవత్సరాలు కుటుంబ సభ్యులు మరణ వార్త విని శోకసముద్రంతో మునిగిపోయారు ఎవ్వరిని కదిలించిన అందరి నోట చాలా మంచిది అందరి కలుపుగోలుగా ఉండే వ్యక్తి అని శోకసముద్రలతో ముని పోయారు కుటుంబ సభ్యులు బంధువులు ఈ వయసులో గుండెపోటు రావడంతో మరణించడంతో బాధ మా మధ్యలో లేకపోవడం చాలా దురదృష్టకరమని నిన్న గాని మొన్న గాని మూడు నాలుగు రోజులు మాతోనే ఉండి ఈరోజు ఇలా మరణించడం వల్ల మేము తట్టుకోలేకపోతున్నామని కుటుంబ సభ్యుల బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు

## మహిళ మండలి స్థలం పై ఫిర్యాదులు... పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట:**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మహిళ మండలి స్థలంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో మున్సిపల్ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. కొంతకాలంగా ఆ స్థలం కబ్జాకు గురైందనే ఆరోపణలు వినిపించడంతో పాటు స్థానిక ప్రజలు, సామాజిక కార్యకర్తలు మున్సిపాలిటీకి ఫిర్యాదు చేయడంతో అధికారులు చర్యలు చేపట్టారు.

ఈ నేపథ్యంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ స్వయంగా అక్కడికి వెళ్లి స్థల పరిస్థితిని పరిశీలించారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈ పరిశీలన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. స్థానిక ప్రజలు, వార్డు నాయకులు, మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి సమస్యపై పూర్తి వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మహిళ మండలి స్థలం కబ్జాకు గురైందని కొందరు సామాజిక కార్యకర్తలు మరియు 28వ వార్డు



ప్రజలు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రజల ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని సంబంధిత స్థలాన్ని ప్రత్యక్షంగా సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించామని చెప్పారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని స్థలానికి సంబంధించిన పాత రికార్డులు, మున్సిపల్ పత్రాలను కూడా పరిశీలించి నిజానిజాలు వెలికితీసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

మహిళ మండలి స్థలం గతంలో మహిళా సంఘాల సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపయోగపడే విధంగా కేటాయించబడినదని స్థానికులు చెబుతున్నారని చైర్మన్ తెలిపారు. అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు ఆ స్థలంపై ఆక్రమణలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

స్థలాన్ని పరిశీలించిన సందర్భంగా స్థానిక ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ మహిళ మండలి స్థలాన్ని మహిళా సంఘాల కార్యకలాపాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు వినియోగించేలా మున్సిపాలిటీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆ స్థలం ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని కూడా వారు సూచించినట్లు సమాచారం.

మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ మహిళ మండలి స్థలం ప్రజల ప్రయోజనాల కోసం వినియోగించబడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థలంపై ఎలాంటి ఆక్రమణలు జరిగినట్లు నిరూపితమైతే వాటిని తొలగించి మున్సిపల్ ఆస్తిగా రక్షిస్తామని తెలిపారు. ప్రజల ప్రయోజనాలకు భంగం కలిగించే ఎలాంటి చర్యలను మున్సిపాలిటీ సహించబోదని ఆయన స్పష్టం చేశారు.

అలాగే స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి, పాత రికార్డులు, పటాలు, మున్సిపల్ రిజిస్టర్లు పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మహిళ మండలి స్థలాన్ని అభివృద్ధి చేసి మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించే కేంద్రంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం మార్చి 12, 2026

# ఆడపిల్లల్ని చదివించండి, వారి భవిష్యత్తును అభివృద్ధి పరచండి - సి డబ్ల్యు సి చైర్ పర్సన్ అశోక్





- **18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు పెళ్లి చేస్తే శిక్ష తప్పదు**
- **ఆడపిల్లలను వేధింపులకు గురి చేస్తే కఠిన శిక్షలు**
- **ఆడవారు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుంది - ఆజమ్మ**

నారాయణ పేట జిల్లా మార్చి 11,భారతీయ వెలుగు
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ
నారాయణపేట జిల్లాలో జీవనోపాధి అభివృద్ధి సంస్థ,హెచ్ డి ఎఫ్ సి సెక్యూరిటీస్ ఆధ్వర్యంలో అమలవుతున్న నో యువర్ మనీ ప్రాజెక్ట్ కింద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు దీపప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. మహిళల ఆర్థిక అవగాహన, సామాజిక భాగస్వామ్యం,స్వయం సాధికారతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.

### మహిళల సాధికారతపై అతిథుల ప్రసంగాలు

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సునీత,జిల్లా సహకార సంఘాల సహాయ రిజిస్ట్రార్ జి.లావణ్య,బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ అశోక్, సఖి కేంద్రం నిర్వాహకురాలు క్రాంతి రేఖ,జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సహాయ కార్యక్రమ నిర్వాహకుడు ఎన్ నారాయణ,బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు కమల,జిల్లా సమన్వయకర్త హజమ్మ తదితరులు పాల్గొని మాట్లాడారు. సి డబ్ల్యు సి చైర్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ.. ఆడపిల్లలను వేధిస్తే చర్యలు తప్పమన్నారు. ఆడపిల్లలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 18 సంవత్సరాలు దాటక ముందే పెళ్లి చేస్తే కటకటాలకు గురవుతారని తెలిపారు. 18 సంవత్సరాల దాటకముందు పెళ్లిళ్లు చేస్తే ఆడపిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని, పెళ్లిళ్లు చేసిన తల్లిదండ్రుల పైన చేసుకునే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆడపిల్లలని కనీసం డిగ్రీ వరకు చదివిస్తే వారి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందన్నారు. ఎస్సై సునీత మాట్లాడుతూ.. ఆడపిల్లలు 18 సంవత్సరాలు ఉండక ముందే పెళ్లిళ్లు చేస్తే అనారోగ్య పాలకు గురి అవుతారని పుట్టబోయే పిల్లలు అనారోగ్య పాల్వాయి వారి ఆరోగ్యం చినాశనమవుతుందన్నారు. వారి బంగారు భవిష్యత్తును నాశనం చేయొద్దని ఆడపిల్లల తల్లిదండ్రులకు సూచించారు. ఆడపిల్లల రక్షణ కోసం సి టీం భరోసా తదితర సంస్థలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఆజమ్మ మాట్లాడుతూ.. ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఆడపిల్లలు మగవాళ్ళతో సమానంగా అభివృద్ధి చెందాలని ఆమె తెలిపారు. మాట్లాడుతూ
ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మహిళల సాధికారత గురించి మాట్లాడుతూ మహిళలు కుటుంబ నిర్ణయాలలో భాగస్వామ్యం కావాలని, సమాజ అభివృద్ధిలో ముందుండి పనిచేయాలని సూచించారు.ముఖ్యంగా సునీత,లావణ్య మహిళలు ఆర్థికంగా బలపడేందుకు అవసరమైన అవగాహన కలిగి ఉండాలని, స్వయం నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని ప్రోత్సహించారు.మహిళలు విద్య, ఉపాధి,వ్యాపార రంగాల్లో ముందుకు రావడం ద్వారా కుటుంబం,సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

మహిళా వ్యాపారవేత్తల ఉత్పత్తుల ప్రదర్శన
ఈ వేడుకలలో భాగంగా మహిళా వ్యాపారవేత్తల కోసం ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించే అవకాశం కల్పించారు.మహిళలు తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు, చేతిపనులు,ఇతర వస్తువులను ప్రదర్శించి తమ ప్రతిభను చూపించారు.దీని ద్వారా మహిళా వ్యాపారవేత్తలకు తమ ఉత్పత్తులను ప్రజలకు పరిచయం చేసుకునే అవకాశం లభించింది.అలాగే వారి ఉత్పత్తులకు మార్కెట్ అవకాశాలు పెరుగుతాయని అతిథులు అభినందించారు.
ఈ కార్యక్రమంలో మహిళా వ్యాపారవేత్తలు,సంఘ సభ్యులు,స్వయం సహాయక సంఘాల మహిళలు, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆర్థిక అవగాహన సలహాదారులు చాంద్ సుల్తాన,కూడా పాల్గొని మహిళలకు ఆర్థిక నిర్వహణ, పొదుపు,వ్యాపార అభివృద్ధి గురించి సూచనలు అందించారు.అలాగే జీవనోపాధి అభివృద్ధి సంస్థ తరపున ఉప కార్యక్రమ నిర్వహణాధికారి మంజునాథ్,సమూహ నిర్వహణాధికారులు ఎన్ శ్రీకాంత్,బి,హరిలత కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ వేడుకలకు సుమారు 30 మంది ప్రగతి సఖిలు,35 పైగా మహిళా వ్యాపారవేత్తలు,సుమారు 180 మందికి పైగా మహిళలు హాజరయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజం,స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ సంస్థల మధ్య సమన్వయం పెంపొందించడానికి మంచి వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు ప్రాజెక్ట్ ద్వారా మహిళలకు అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని సూచించారు.
ఈ కార్యక్రమం అందరి సహకారంతో విజయవంతంగా ముగిసింది.

# నిబంధనలకు నీళ్లొదిలిన మట్టి మాఫియా.

- అధికారుల కళ్ళకు గంతలు.
- పట్టపగలే మట్టి మాఫియా అరాచకం
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు!




రంగారెడ్డి, మార్చి 11, 2026: భారతీయ వెలుగు
కేశంపేట మండల పరిధిలోని పోల్కోనిగుట్ట తండా గ్రామ పంచాయతీలో సర్వే నంబర్ 32 లో మట్టి మాఫియా రెచ్చిపోతోంది.ఎటువంటి అనుమతులు లేకుండా,నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో మట్టిని తరలిస్తూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు.పట్టపగలే యథేచ్ఛగా సాగుతున్న ఈ దందాపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### భారీ యంత్రాలతో తవ్వకాలు

గత కొన్ని రోజులుగా పోల్కోనిగుట్ట తండా పరిసరాల్లో రెండు పెద్ద ఇటాచి (ఎక్స్కవేటర్లు) యంత్రాలతో భూమిని తవ్వుతూ,పెద్ద సంఖ్యలో టిప్పర్ల ద్వారా మట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.ముఖ్యంగా యా07ఖూ0019 అనే నంబర్ గల వాహనంతో పాటు మరికొన్ని భారీ వాహనాలు నిరంతరం మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం.

### అధికారులు ఏం చేస్తున్నారు?

"మా కళ్ల ముందే ఇంత పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలు జరుగుతుంటే అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారు?" అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.అధికారుల అండదండలతోనే ఈ అక్రమ రవాణా సాగుతోందా? లేక వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### గ్రామస్తుల ఆవేదన:

"భారీ వాహనాల రాకపోకలతో రహదారులు ధ్వంసమవడమే కాకుండా, పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలి."

### తక్షణ చర్యలు అవసరం

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ,ఇష్టానుసారంగా మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ మరియు మైనింగ్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు...

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు ఆపాలి ...

భారతీయ వెలుగు నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:
అమెరికా,ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ నారాయణపేట జిల్లా కేంద్రంలో సావర్కార్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు సాగర్ మాట్లాడుతూ.. అమెరికా ప్రపంచ దేశాలపై అడ్డగోలుగా దాడులు చేస్తున్నదని ఆయా దేశాల నాయకత్వాన్ని ప్రజలను చంపి ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తుందని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాలను తన పెత్తనాన్ని వ్యతిరేకించిన అనేక దేశాల పై గతంలో యుద్ధాలు చేసి దాదాపు అయ దేశాల అధ్యక్షులను హత్యలు చేసింధాన్నారు.అమెరికా పెత్తనానికి వ్యతిరికంగా గళమెత్తిన ఇరాన్ అధ్యక్షుణ్ని దారుణంగా హత్యచేసిందన్నారు. అణుకర్మగారాలను ధ్వంసం చేసిందని వేల మంది చావుకు కారణమైందన్నారు.ఈ యుద్ధంవల్ల మనదేశంపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు ఇప్పటికీ సిలిండర్ ధర 60రూలు పెంచిందన్నారు.రానున్న కాలంలో పెట్రోల్,డిజిల్,ధరలు,పెరిగి నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం




పడుతుందన్నారు.అమెరికా ఇజ్రాయిల్ వెంటనే ఇరాన్ పై యుద్ధం ఆపి శాంతిని నెలకొల్పాలన్నారు.టారిఫ్ల పేరుతో మన ఇండియా పై కూడా పన్నుల భారం మోపటానికి పూనుకున్నదని అమెరికా విధించిన 50 శాతం సుంకాలను 18 శాతానికి తగ్గించడమే విజయంగా భారత ప్రభుత్వం ప్రకటించడం హాస్యస్పదం అన్నారు. గతంలో మూడు శాతం టారిపులు ఉండేవని అదేవిధంగా భారత్లో అమెరికా వస్తువుల దిమతిపై 30% టారిపూలు ఉంటే దాన్ని సున్నా శాతానికి తగ్గించిందన్నారు.దీనివల్ల భారత వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతుంది అని తెలిపారు. జిల్లా కార్యదర్శి వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ.. అమెరికా వెనిజులా అధ్యక్షుడైన మధురో ను అతని భార్యను కిడ్నాప్ చేసి అమెరికాలో నిర్బంధించిందని క్యూబాను లొంగదీసుకోవటానికి అనేక రకాలుగా ఎన్నోసార్లు క్యూబా దేశ అధ్యక్షునిపై ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన అది సాధ్యం కాలేదని ఇరాన్ పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడిని హత్యచేసి వేలది మందిని పొట్టనపెట్టుకున్నదని విమర్శించారు.అమెరికా ప్రపంచ దేశాల మధ్య నిరంతరం యుద్ధాలు జరుగుతుంటే అమెరికా బాంబులు అమ్ముకుని వ్యాపారం చేసుకోవాలని చూస్తుంటాదని అదేవిధంగా వెనిజులా గాని ఇరాన్ పై కానీ దాడులకు పాల్పడడం వల్ల ఆ దేశాలలోని ఆయిల్ సంపదను దోచుకోవడానికేనని అన్నారు. అంతర్జాతీయ శాంతి ఒప్పందాలను తుంగలో తొక్కి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ట్రంపు సామ్రాజ్య వాద విధానాలపై మోడీ నోరు విప్పాలని డిమాండ్ చేసారు.కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్,అంజిలయ్య, ఆంజనేయులు,గోవింద్ రాజ్, కాశప్ప,దస్తప్ప,బాల్రమ్,మహ్మద్అలీ,శివకుమార్,నరహరి, అరుణ్,రామకృష్ణ,పవన్, కనకప్ప,ప్రకాశ్,మోహాన్, దేశాయిపల్లి సర్పంచ్ లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో సమ్మె జరగకుండా ప్రభుత్వంలో విలీనం చేయండి

**తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు ముదిరాజ్**



భారతీయ వెలుగు పరిగి
గత నెల ఇందిరా పార్క్ వద్ద ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనం చేయాలని,వేతన సవరణ చేయాలని యూనియన్లను అనుమతించాలని ఇతర సమస్యను పరిష్కరించాలని పెద్ద ఎత్తున ప్రభుత్వానికి నిరసన రూపంలో ధర్నా ద్వారా తెలియజేయడం జరిగినది.అందువలన ఆర్టీసీలో సమ్మె జరగకుండా ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చి సమ్మెను నివారించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి కి టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ కోరారు. 2017 లో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆవిర్భావ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ ని ప్రభుత్వంలో విలీనం చేయు నినాదంతో యూనియన్ స్థాపించి 2019 రాష్ట్రవ్యాప్తంగా 97 డిపోలలో కార్మిక చైతన్య యాత్ర కొనసాగించి ప్రభుత్వంలో విలీనం చేయాలనీ సమ్మె నోటీసు ఇచ్చి అన్ని యూనియన్లు 55 రోజులు సమ్మె చేయగా అప్పటి ప్రభత్వం గుర్తించి ప్రభుత్వంలో విలీనం చేయుటకు అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్కు పంపగా గవర్నర్ గెజిట్ రిలీజ్ చేశారు. కాని కెసిఆర్ స్వార్థంతో డేట్ ఆఫ్ అపాయింట్మెంట్ ఆపి నోటి కాడికి వచ్చిన అన్నము లాక్కున్నట్టుగా మోసం చేశారని హనుమంతు ముదిరాజ్ అన్నారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వంలో విలీనంతో పాటు వేతన సవరణ రావలసిన బకాయిలు యూనియన్ల అనుమతి ఇస్తానని మేనిఫెస్టోలో పెట్టినారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆ సమస్యలను పరిష్కరించ లేదు.కానీ కొన్ని ఆర్థికమైన సమస్యలు 2017 వేతన సవరణ, 2013 సంబంధించిన బాండ్ డబ్బులను సిసిఎస్ డబ్బులను రావాల్సిన కొన్ని బకాయిలను చెల్లించారు. కానీ అసలు చేయాల్సింది ప్రభుత్వంలో విలీనం వేతన సవరణలు చేయలేదని అందువల్ల వాటిని వెంటనే పరిస్కారం చేసి ప్రభుత్వ మాట నిలుపుకోవాలని సమ్మె చేయకుండా సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి నీ కోరారు.

# వ్యాధి వచ్చాక చికిత్స కన్నా.. నివారణే మేలు

- **14 ఏళ్లు పూర్తయిన ఆడ పిల్లలందరూ హ్యూమ్ వ్యాక్సినేషన్ చేయించుకోవాలి.**
- **గర్భాశయ క్యాన్సర్‌ను నివారించేందుకు ముందస్తుగా 'గార్డసిల్ 4' వ్యాక్సిన్ ఒక డోస్ తీసుకోవాలి.**
- **మార్చి 11వ తేదీ నుండి మూడు నెలల పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా వ్యాక్సినేషన్ జరుగుతుంది.**
- **జొన్నవాడలో HPV వ్యాక్సినేషన్సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

భారతీయ వెలుగు ప్రతి నిధి మురళి నెల్లూరు జిల్లా,,,
బుచ్చిరెడ్డి పాలెం మండలం జొన్నవాడ గ్రామంలోని



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాంజ) వద్ద నివహించిన హ్యూమ్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యాధి వచ్చాక చికిత్స కోసం ఇబ్బంది పడటం కంటే.. రాకుండా ముందుగానే నివారించుకోవడం ఉత్తమమని సూచించారు. ముఖ్యంగా ఆడవారిని వేధించే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన హ్యూమ్ వ్యాక్సిన్ ఒక గొప్ప రక్షణ కవచమని ఆమె పేర్కొన్నారు. మార్చి 11వ తేదీ నుండి మూడు నెలల పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఈ కార్యక్రమం జరుగుతుందని 14 ఏళ్లు పూర్తయిన ఆడపి ల్లలందరూ హ్యూమ్ టీకా తీసుకోవడానికి అర్హులని తెలిపారు.
ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 15 వేల 600 మంది హ్యూమ్ వాక్సినైజేషన్ చేయించుకునేందుకు ఆన్ లైన్ లో ఎన్ రోల్ చేసుకున్నారని తల్లి దండ్రులు తమ అనుమతి పత్రాలను అందజేసి పిల్లలకు 'గార్డసిల్ 4' వ్యాక్సిన్ ఒక మోతాదు వేయించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు కోరారు. వాక్సిన్ వేయించుకున్న వివరాలను ఖ-ఔఅఅ పోర్టల్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ ద్వారా సర్టిఫికేట్ కూడా అందజేస్తామని, ఈ ఉచిత అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్యాన్సర్ రహిత సమాజం కోసం అందరూ సహకరించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వి సుజాత, హ్యూమ్ వ్యాక్సినేజేషన్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ అమరేంందర్ నాథ్ రెడ్డి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి, జొన్నవాడ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ అహ్మద్ బాబు, డాక్టర్ వినయ్ కుమార్ లతో పాటు బుచ్చిరెడ్డి పాళెం మండల టిడిపి మరియు కూటమి నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలను సందర్శించిన ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా టీం

భారతీయ వెలుగు చేగుంట ప్రతినిధి మార్చ్ 10
చేగుంట మండలం రుక్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా టీం సభ్యుడు సాయి



కిరణ్ సందర్శించారు, కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణారావు ఆధ్వర్యంలో ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ఆయన పరిశీలించారు, తెలుగు ఆంగ్లం గణితం సబ్జెక్టులలో విద్యార్థులకు నైపుణ్యాల పెంపుదలకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, శ్రీనివాస్, ఉపాధ్యాయుడు భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నాను...

- బిఆర్ఎస్ ఎల్ పికి నెలకు రూ. 5 వేలు సభ్యత్వ రుసుము తీసుకున్నారు
- పార్టీ ఫిరాయింపులకు పాత్రదారి, సూత్రదారి కేసీఆరే
- నైతిక విలువలు కడియం కేనా.. కేసీఆర్ కు వర్తించావా..
- తెలంగాణలో రాజకీయ వ్యవస్థను భ్రష్టుపట్టించానని కేసీఆర్ క్షమాపణ చెబితే ఆ మరుక్షణమే రాజీనామా చేస్తా..



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 11**
పార్టీ ఫిరాయింపులపై దాఖలైన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. బుధవారం హైదరాబాదులో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కేసీఆర్ స్వయంగా తెలంగాణలో రాజకీయ వ్యవస్థను భ్రష్టుపట్టించాను, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి తప్పు చేశానని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెబితే ఆ మరుక్షణమే రాజీనామా చేసి ప్రజా క్షేత్రంలోకి వెళ్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ విసిరారు. అలా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పే ధైర్యం కేసీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పకపోతే మా రాజీనామాల గురించి మాట్లాడే అర్హత మీకు లేదని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల పిటిషన్ లు చట్ట బద్ధం కావని, అసలు అనర్హత పిటిషన్ కు అర్హత లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నియామవళి ప్రకారం పార్టీ ఫిరాయింపుకు పాల్పడితే ఆ సభ్యునికి షోకాజ్ నోటీసులు ఇచ్చి వివరణ తీసుకోవాలని అన్నారు. అలా నాకు ఎలాంటి షోకాజ్ నోటీసులు ఇవ్వలేదని, వివరణ తీసుకోలేదని తెలిపారు. పార్టీ విప్ ఏనాడూ దిక్కరించలేదని వెల్లడించారు. కేసీఆర్ ఇప్పటి వరకు పార్టీ ఫిరాయింపుల పై మాట్లాడలేదని, పార్టీ పరంగా కేసీఆర్ ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నించారు. శాసనసభా సమావేశాలలో కేటీఆర్ మా సభ్యుల సంఖ్య 38 అందుకు తగ్గట్లుగా మాకు సమయం ఇవ్వండని స్పీకర్ ను అడిగినట్లు తెలిపారు. మాపై అనర్హత వేటు వేయాలని పిటిషన్ ఇచ్చి బిఆర్ఎస్ ఎల్ పికి నెలకు 5 వేల రూపాయలను మా జీతం నుండి సభ్యత్వ రుసుము తీసుకుంటున్నారని తెలిపారు. 2014 నుండి 2023వరకు కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో ఎన్ని రాజకీయ పార్టీల నుండి ఎంత మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. అసలు పార్టీ ఫిరాయింపులకు పాత్రదారులు, సూత్రదారులు మీరేనని అన్నారు. 36మంది ఎమ్మెల్యేలను చేర్చుకొని పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడమే కాకుండా పార్టీ మారిన ఇద్దరు ఎమ్మెల్యేలను మంత్రులను చేసిన చరిత్ర మీదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీలు ఉండకూడదని శాసనసభా పక్షాలను సైతం పార్టీలో విలీనం చేసుకున్నారని విమర్శించారు. అయినా కేటీఆర్ సుద్దపూస లెక్క మాట్లాడుతున్నాడని ఏద్దేవా చేశారు. ఆనాడు మీరు చేసింది తప్పని భావిస్తే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆరే స్వయంగా నేను చేసింది తప్పు, తెలంగాణలో రాజకీయ వ్యవస్థను భ్రష్టుపట్టించానని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, అలా చెప్పిన మరుక్షణమే నేను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. అలా చెప్పే దమ్ము కేసీఆర్ కు ఉందా అని ప్రశ్నించారు. ఒకవేళ అలా చెప్పలేక పోతే మా రాజీనామా ల గురించి మాట్లాడే అర్హత మీకు లేదని స్పష్టం చేశారు.

# వెలుగుమట్ల భూదాన్ భూమి బాధితులకు తక్షణ న్యాయం చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం




**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 11**
ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూదాన్ భూముల సమస్యతో ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణ న్యాయం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. భూదాన్ భూమి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మూడో రోజు కొనసాగుతున్న నిరవధిక నిరాహార దీక్షలో పాల్గొంటున్న కల్వకుంట్ల కవిత గారికి సంఘీభావం తెలుపుతూ ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, ఖమ్మం పట్టణానికి సమీపంలోని వెలుగుమట్ల ప్రాంతంలో ఉన్న భూదాన్ భూముల్లో సుమారు 600 కుటుంబాలు సంవత్సరాలుగా నివసిస్తూ తమ కష్టార్జిత ధనంతో ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. భూములపై స్పష్టమైన పరిష్కారం ఇవ్వాల్సిన ప్రభుత్వ అధికారులు సమస్యను దీర్ఘకాలంగా నిర్లక్ష్యం చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. భూదాన్ ఉద్యమం ద్వారా పేదలకు ఇవ్వాల్సిన భూములు పేదల జీవనాధారంగా మారాల్సింది పోయి, రికార్డుల గందరగోళం మరియు అధికారుల నిర్లక్ష్యంతో వివాదాల కేంద్రంగా మారడం విచారకరమని పేర్కొన్నారు. భూముల విలువలు పెరిగిన తరువాత మాత్రమే ప్రభుత్వం అక్రమ ఆక్రమణల పేరుతో చర్యలు తీసుకోవడం ప్రజలలో అనుమానాలు రేకెత్తిస్తున్నదని ఆయన అన్నారు. ఇటీవల నిర్వహించిన భారీ ఎత్తున కూల్చివేత చర్యల వల్ల సుమారు 600 కుటుంబాలు, దాదాపు 3000 మంది ప్రజలు ఒక్కసారిగా గూడు కోల్పోయి రోడ్డునపడ్డారని సత్యం ఆవేదన వ్యక్తం చేశారు. పేదల జీవితకాల పొదుపులతో నిర్మించిన ఇళ్లు ఒక్కరోజులో కూల్చివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ముందస్తు పునరావాసం కల్పించకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రభుత్వ పరిపాలనా వైఫల్యాన్ని సూచిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం తర్వాత సర్వేలు చేస్తామని, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రకటించడం సరిపోదని, ముందుగా బాధిత కుటుంబాలకు తక్షణ పునరావాసం కల్పించి, భూదాన్ భూములపై స్పష్టమైన విధానం ప్రకటించాలని సత్యం డిమాండ్ చేశారు. మధ్యవర్తుల మోసాలకు గురైన పేదలపై చర్యలు కాకుండా, అలాంటి అక్రమాల వెనుక ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వెలుగుమట్ల ఘటన తెలంగాణలో భూసంబంధిత పరిపాలనలో ఉన్న లోపాలను బయటపెట్టిందని ఆయన పేర్కొన్నారు. పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఆయన కోరారు. భూమి కోసం పోరాడుతున్న వెలుగుమట్ల బాధిత కుటుంబాలకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని గుజ్జ సత్యం స్పష్టం చేశారు. ప్రభుత్వం బాధితుల సమస్యలను సానుభూతితో పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మహిళల విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే

- సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులు
- వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 11**
మహిళాల విద్యకు, సామాజిక సమానత్వం కోసం బాటలు వేసి, నేటి తరానికి మార్గదర్శిగా నిలిచిన ధీర వనిత, భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి సావిత్రిబాయి పూలే అని వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ అన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహన్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలకు విద్యయే జీవితానికి మార్గదర్శి అని, అట్టి విద్యను మహిళా లోకానికి ఆనాడే చైతన్యం కల్పించిన ధీరశాలి సావిత్రిబాయి పూలే అని, ఆమె సేవలు సమాజానికి చిరస్మరణీయమని, సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆమె చేసిన కృషి నేటి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ఆమె చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆమె చూపిన ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని మోహన్ గౌడ్ అన్నారు.

# కాజిపేట్ దర్గాలో దావత్--ఎ--ఇఫ్తార్ విందు

- దర్గా పీఠాధిపతి హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా ఆధ్వర్యంలో





**భారతీయ వెలుగు / వరంగల్ మార్చి 11**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కాజిపేట్ దర్గాలో దావత్--ఎ--ఇఫ్తార్ కార్యక్రమం నిర్వహించారు. దర్గా పీఠాధిపతి,తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ షా గులాం అఫ్జల్ బియాబాని (ఖుస్రో పాషా) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి డా.గౌస్ హైదర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామీ్స,మైనార్టీ ప్రెసిడెంట్ హన్మకొండ అజీజ్ మీర్జా,కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అబ్బు బక్కర్,తోట హరీష్ తదితరులు హాజరయ్యారు. పండితులు, పాస్టర్లు,మసీదు ఇమాములు,సిక్కు కమిటీ పెద్దలు సహా వివిధ మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొని ఇఫ్తార్ విందులో భాగమయ్యారు. ఈ సందర్భంగా ఖుస్రో పాషా మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం,సహనం, దాతృత్వం,మానవతా విలువలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసం ద్వారా మనసును పవిత్రంగా చేసుకోవడంతో పాటు అవసరమైన వారికి సహాయం చేయడం రంజాన్ మాసం ప్రధాన సందేశమని అన్నారు. సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొని అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు,దర్గా కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ జంగా రాఘవరెడ్డి సతీమణి సుజాత



**భారతీయ వెలుగు /బ్యూరో, మార్చి 11**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజిపేట్ మండలం 47వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యవరం మధుకర్ తండ్రి సత్యవరం వెంకటేశ్వర్లు దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జంగా రాఘవరెడ్డి సతీమణి జంగా సుజాత రెడ్డి బుధవారం స్థానికంగా నిర్వహించిన సత్యవరం వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి జంగా సుజాత రాఘవరెడ్డి హాజరై,నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు ధైర్యం, ఆత్మస్థైర్యం కలగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్ కాంటెస్ట్ కార్పొరేటర్ కత్తుల కవిత, అనిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, కాసర్ల నాగేష్, అశోక్ గంగుల రాజి రెడ్డి, వసుకుల శీను, ఇమ్మడి బాబు, సురేందర్, మాతంగి విలియమ్స్ సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాజిపేట్ దర్గాలో ఘనంగా దావత్--ఎ--ఇఫ్తార్ విందు

- దావత్--ఎ--ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బెగ్



**భారతీయ వెలుగు / వరంగల్ మార్చి 11**
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కాజిపేట్ దర్గాలో దావత్--ఎ--ఇఫ్తార్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దర్గా పీఠాధిపతి,తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ సయ్యద్ షా గులాం అఫ్జల్ బియాబాని (ఖుస్రో పాషా) ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బెగ్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి డా.గౌస్ హైదర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామీ్స, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ అబ్బు బక్కర్,తోట హరీష్ తదితరులు హాజరయ్యారు. పండితులు, పాస్టర్లు,మసీదు ఇమాములు,సిక్కు కమిటీ పెద్దలు సహా వివిధ మతాలకు చెందిన మత పెద్దలు పాల్గొని ఇఫ్తార్ విందులో భాగమయ్యారు. ఈ సందర్భంగా ఖుస్రో పాషా మాట్లాడుతూ.. రంజాన్ మాసం త్యాగం,సహనం, దాతృత్వం,మానవతా విలువలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసం ద్వారా మనసును పవిత్రంగా చేసుకోవడంతో పాటు అవసరమైన వారికి సహాయం చేయడం రంజాన్ మాసం ప్రధాన సందేశమని అన్నారు. సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం నెలకొని అన్ని మతాల ప్రజలు ఐక్యంగా జీవించాలని ఆకాంక్షించారు. అదే విధంగా జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బెగ్ మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం సోదరభావానికి, త్యాగానికి నిదర్శనమని, రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటించడం ద్వారా మనుషుల్లో సహనం, నియమం, పరస్పర గౌరవం వంటి విలువలు పెంపొందుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు,దర్గా కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కవితక్క దీక్షకు తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మద్దతు..



**భారతీయ వెలుగు /హుజురాబాద్, మార్చి 11**
ప్రభుత్వము భూదాన భూములలో నివసిస్తున్న ఇల్లు లేని నిరుపేద ప్రజల ఇళ్లను అన్యాయంగా కూల్చేసి రాజకీయ బడా నాయకులకు ధార దత్తం చేయడం కోసమే అధికారులు పనిచేస్తున్నట్లు కనిపిస్తుందని ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. ఇట్టి విషయంపైన ఖమ్మంలో వెలుగుమట్ల ఇల్లు లేని పేద ప్రజల కోసం ప్రజాసామికంగా పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ని, డాక్టర్ విశారదన్ మహారాజ్ ను పోలీసులు అరెస్టు చేయడానికి తమ సంఘం వ్యతిరేకిస్తుందని, పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న తెలంగాణ జాగృతి అధినేత్రి కవితక్క ధైర్యానికి, నిబద్ధతకు మనమందరం సెల్యూట్ చేయాలన్నారు. అరెస్ట్ చేసినా వెనక్కి తగ్గను... బాధితులకు న్యాయం జరిగే వరకు నా దీక్ష ఆగదు అని కవితక్క చెప్పడం ఆమె ప్రజల పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. వెలుగుమట్లలో ఇళ్లు కూల్చేసి బాధితులను రోడ్డున పెట్టిన ప్రభుత్వం వెంటనే దిగివచ్చి అదే చోట వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలనీ, అలాగే ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారికి న్యాయం చేయాలన్నారు. కవితక్క పోరాటం ఒక వ్యక్తి కోసం కాదు... అది బాధితుల గుండె నొప్పి కోసం, వారి భవిష్యత్తు కోసం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలనీ, అప్పటివరకు ఈ పోరాటం ఆగదు, ఈ దీక్ష ఆగదు, న్యాయం జరిగే వరకు కవితక్క కు తెలంగాణ ఆదివాసి జాగృతి అండగా ఉంటుందని తెలియజేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి తమ సంఘం సిద్ధంగా ఉందని లోకిని రాజు పేర్కొన్నారు.

# గ్యాస్ బుకింగ్ పేరుతో సైబర్ మోసాలు అప్రమత్తంగా ఉండాలి: సీపీ సజ్జనార్



**భారతీయ వెలుగు వరంగల్ మార్చి 11**
వంట గ్యాస్ సిలిండర్ల కొరతపై ప్రజల్లో ఉన్న ఆందోళనను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీ.పీ.సజ్జనార్ ప్రజలను హెచ్చరించారు. గ్యాస్ బుకింగ్ కోసం ఆన్‌లైన్‌లో వెతికే అమాయకులనే లక్ష్యంగా చేసుకుని కొత్త తరహా మోసాలకు తెరతీస్తున్నట్లు ఆయన తెలిపారు. తక్షణమే గ్యాస్ సిలిండర్ డెలివరీ చేస్తామని, అదనపు సిలిండర్లు అందిస్తామని సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రకటనలు ఇస్తూ సైబర్ కేటుగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా నకిలీ వెబ్‌సైట్ లింకులను పంపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ఆన్‌లైన్‌లో ముందుగా డబ్బులు చెల్లిస్తే గ్యారెంటీగా, అత్యవసరంగా గ్యాస్ సరఫరా చేస్తామని చెప్పే సందేశాలు వస్తే అవి సైబర్ మోసాలేనని ప్రజలు గుర్తించాలని సీపీ సూచించారు. ఇలాంటి అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదని హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ బుకింగ్ లేదా ఆన్‌లైన్ చెల్లింపుల కోసం గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లు లేదా అధీకృత గ్యాస్ ఏజెన్సీలను మాత్రమే ఆశ్రయించాలని సూచించారు. ఆకర్షణీయమైన ఆఫర్లకు మోసపోయి గుర్తుతెలియని వ్యక్తులతో బ్యాంక్ ఖాతా వివరాలు,ఓటీపీ,యూపీఐ పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని పంచుకోకూడదని స్పష్టం చేశారు. నకిలీ వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తే ఆర్థిక సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఎవరైనా ఇలాంటి సైబర్ మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలని, లేదా అధికారిక వెబ్‌సైట్ https:// cybercrime.gov.in లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.

TGTEL/26/A0320
భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
గురువారం మార్చి 12, 2026

# ఐపిఎల్ తొలి షెడ్యూల్ విడుదల

**28న బెంగుళూరుతో తొలి మ్యాచ్**

క్రికెట్ అభిమానులు ఎప్పుడా అని ఎదురుచూస్తోన్న ఐపీఎల్ 2026 అధికారిక షెడ్యూల్ వచ్చేసింది. మార్చి 28 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం కానుంది. పలు రాష్టాల్లో ఎన్నికల దృష్ట్యా షెడ్యూల్ విడుదల కాస్త ఆలస్యమైంది. కాగా ఎన్నడూ లేని విధంగా సరికొత్తగా ఈ సీజన్‌కు తెరలేవనుంది. ఈసారి రెండు దశల్లో ఈ టోర్నీని నిర్వహించనున్నారు. ప్రస్తుతానికి 20 మ్యాచ్‌లకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు. ఏప్రిల్ 12 వరకు ఇవి కొనసాగనున్నాయి. తొలి మ్యాచులో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీ, ఎస్ఆర్‌హెచ్ తలపడనున్నాయి. ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపడనున్నాయి. 29న ముంబయి ఇండియన్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్; 30న రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్; 31న పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్; ఏప్రిల్ 1న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలు ప్రకటించిన తర్వాత పూర్తి షెడ్యూల్ విడుదల చేస్తారని సమాచారం.




# ధోనీ ఈ సీజన్ అంతా ఆడుతాడు

## సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ప్రకటన

ఐపీఎల్ 2026 సందడి మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఇప్పటికే స్టార్ ప్లేయర్లంతా సన్నద్ధ మవుతున్నారు. అయితే ఐపీఎల్ అనగానే అభిమానుల్లో మెదిలేది ఒక్కటే ప్రశ్న.. క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీ బరిలోకి దిగుతాడా? లేదా? చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపిన ధోనీపైనే ఈసారి కూడా అందరి దృష్టి ఉంది. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథ్ ఓ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సీజన్‌లో ధోనీ ఆడనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. 'ఎంఎస్ ధోనీ ఈ సీజన్‌లోనూ ఆడతాడు. అన్ని మ్యాచుల్లోనూ బరిలోకి దిగుతాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వినియోగిస్తారా? అంటే దాని గురించి నేనేం మాట్లాడలేను. అది క్రికెట్‌కు సంబంధించిన నిర్ణయం. స్టాఫ్ ఈ నిర్ణయం తీసుకుంటారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ తీసుకునేది కాదు. బ్యాటర్‌గా ఆడతాడా? వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గానా? ఇంపాక్ట్ ప్లేయర్‌గానా? అనేది వారు డిసైడ్ చేస్తారు' అని స్పష్టం చేశారు. 'టీమిండియా వరుసగా రెండు టీ20 ప్రపంచ కప్‌లను నెగ్గడం సంతోషంగా ఉంది. అందులో సీఎస్కే ప్లేయర్లు సంజు శాంసన్, శివమ్ దూబే అద్భుతంగా ఆడారు. వారి స్ఫూర్తితో ఐపీఎల్‌లో సీఎస్కే ఆటగాళ్లు ఉత్తమ ప్రదర్శన చేస్తారని భావిస్తున్నా. ఇక మా మ్యాచులన్నింటినీ చెన్నై వేదికగా ఆడతాం. తమిళనాడు ఎన్నికల నేపథ్యంలో.. ఆటగాళ్ల ప్రయాణానికి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. పూర్తి స్థాయి షెడ్యూల్ కోసం మేమూ వేచి చూస్తున్నాం' అని తెలిపారు.





# ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ ప్రకటన

## బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ సత్తా

టీ20 ప్రపంచ కప్ 2026ను టీమిండియా ఘనంగా ముగించింది. వరుసగా రెండోసారి కప్‌ను ముద్దాడిన జట్టుగా చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ జాబితాను ప్రకటించింది. ఇందులో భారత బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ సత్తా చాటారు. అభిషేక్ శర్మ తన స్థానాన్ని పదిలపర్చుకుని అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. కాగా టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శనలు చేసిన ఇషాన్ కిషన్ రెండోస్థానానికి దూసుకొచ్చాడు. టీ20 ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఆరంభంలో ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. అతడి ప్రదర్శనతో టీ20 ర్యాంకింగ్స్‌లో అతడి స్థానాన్ని కోల్పోవచ్చనే చర్చ కూడా జరిగింది. ఎట్టకేలకు ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 18 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసి అదరగొట్టాడు. దీంతో అతడి స్థానంలో పదిలం అయింది. 875 పాయింట్లతో అభిషేక్ శర్మ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరోవైపు గత రెండేళ్లు జట్టులోనే లేని ఇషాన్ కిషన్.. దేశవాళీలో సత్తా చాటి తుది జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. అద్భుత ప్రదర్శనలతో ఔరా అనిపించాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో 871 పాయింట్లతో రెండోస్థానంలోకి దూసుకొచ్చాడు. 742 పాయింట్లతో తిలక్ వర్మ ఏడో స్థానంలో ఉండగా.. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్(722) తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇప్పటి వరకు అగ్రస్థానంలో ఉన్న టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తన స్థానాన్ని కోల్పోయాడు. పొట్టి ప్రపంచ కప్ టోర్నీలో వికెట్లు తీసినప్పటికీ ధారాళంగా పరుగులు సమర్పించుకున్న సంగతి తెలిసిందే. దీంతో అఏ÷-గానిస్తాన్ బౌలర్ రషీద్ ఖాన్ 753 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. కాగా వరుణ్ చక్రవర్తి 740 పాయింట్లతో రెండోస్థానానికి పడిపోయాడు. స్టార్ పేసర్ బుమ్రా 702 పాయింట్లతో ఆరో స్థానానికి ఎగబాకాడు. ఐసీసీ ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్ జాబితాలో తొలి స్థానంలో సికందర్ రజా(328), రెండో స్థానంలో హార్దిక్ పాండ్య(299), మూడో స్థానంలో సయామ్ ఆయూబ్(275) ఉన్నారు. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్(201) తొమ్మిదో స్థానానికి ఎగబాకాడు.




# ది ప్యారడైజ్‌లో ఆయా షేర్ సాంగ్ పాపులర్

## మూవీలో నాని నేపథ్యంపై కాసర్ల ఫీలర్

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతానికి 'ది పారడైజ్' అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమాను ఒక పూర్తిస్థాయి రా అండ్ రస్టిక్ సినిమాగా రూపొందిస్తున్నారు మేకర్స్. నాని కెరీర్‌లోనే మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ ఊహించని విధంగా ఈ సినిమాలో ఒక రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగా వర్కవుట్ అయింది, ప్రేక్షకులలో అంచనాలు రేకెత్తించింది. ఇక తాజాగా రిలీజ్ అయిన 'ఆయా షేర్' సాంగ్ బాగా ప్రేక్షకులలోకి వెళ్ళింది. ముఖ్యంగా సాంగ్ భిన్నంగా ఉండడంతో, ఈ సాంగ్ వినేందుకు శ్రోతలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సాంగ్ రాసిన లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ మీడియాతో ఈ సాంగ్ విశేషాలు పంచుకున్నారు. అయితే ఈ విశేషాలు పంచుకుంటున్న క్రమంలో ఆయన ఈ సినిమాలో నాని నేపథ్యం గురించి చెప్పుకొచ్చారు. నిజానికి ఈ సినిమాలో నాని ఒక వేశ్యా వాటికలో ఉంటాడని ముందు నుంచి ప్రచారం జరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు నాని తెగ పేరును పొరపాటున కాసర్ల శ్యామ్ సంబోధించారు. ఈ తెగ 'సవారి తెగ' అని కాసర్ల శ్యామ్ చెప్పుకొచ్చారు. ఈ సాంగ్ చేయడం తనకు చాలా అదృష్టమని, 'దసరా' తర్వాత తనకు ఈ సినిమా కూడా అంత పేరు తెచ్చే సినిమా అవుతుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.

# వీరనారి సత్యవతి



'ఘాజీ', 'అంతరిక్షం' చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు సంకల్ప్ రెడ్డి. ఇప్పుడాయన గోపీచంద్ కథానాయకుడిగా ఓ చిత్రాన్ని తెరకెక్కి స్తున్నారు. శ్రీనివాసా చిట్టూరి నిర్మాత. చారిత్రక డ్రామాతో రూపొందుతున్న ఈ చిత్రంలో కథానాయికగా రీతూ వర్మ నటిస్తున్నారు. ఆ విషయాన్ని చిత్రబృందం మంగళవారం ప్రకటిస్తూ, సినిమాలో రీతూవర్మ పోషిస్తున్న పాత్ర లుక్‌ని విడుదల చేసింది. విల్లు ఎక్కుపెట్టి ఓ యోధురాలి లుక్‌లో కనిపిస్తున్న రీతూవర్మ... ఇందులో 7వ శతాబ్దానికి చెందిన సత్యవతి అనే శక్తిమంతమైన గిరిజన మహిళగా నటిస్తున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. వెలుగు చూడని చరిత్రలోని ఓ అధ్యాయంతో రూపొందుతున్న చిత్రమిదని, కథానాయకుడు గోపీచంద్ కూడా ఇందులో ఓ వీరుడిగా అలరించనున్నారని స్పష్టం చేశాయి. ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. త్వరలోనే విడుదల తేదీపైనా స్పష్టత రానుంది.



# రవితేజ చిత్రంలో తమన్నా?

కాస్త విరామం వచ్చేసిందనే అభిప్రాయం కలిగేలోపే తెలుగులో మరో కీలకమైన అవకాశాన్ని సొంతం చేసుకుని రేసులోకి వచ్చేస్తుంటుంది తమన్నా. దాదాపు రెండు దశాబ్దాలుగా ఆమె తెలుగు చిత్ర పరిశ్రమలో తరచూ అవకాశాల్ని అందిపుచ్చు కుంటూ ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ మధ్య హిందీలోనే ఎక్కువగా నటిస్తున్న ఆమె... త్వరలోనే రవితేజతో కలిసి సందడి చేయనుందని తెలుస్తోంది. రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఇరుముడి' తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తోంది. ఇందులో మరో కీలక పాత్ర ఉంటుందని, ఆ పాత్ర కోసం తమన్నాని ఎంపిక చేశారని సమాచారం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. తండ్రీ కూతురు మధ్య అనుబంధం, భక్తి మేళవింపుగా రూపొందుతున్న చిత్రమి



# సుడిగాలి సుధీర్ ..మూవీ గోట్

ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మార్చి 26న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. త్వరలోనే ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ.. ప్రస్తుతం గోట్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలువబోతుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుందని. తప్పకుండా ఈ చిత్రం అందర్ని అలరిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత అన్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి, సర్వధమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, బ్రహ్మాజీ, పృథ్వీ, ఆడుకాలం నరేష్, రాజేంద్రన్, ఆనంద్ రామరాజ్, చమ్మక్ చంద్ర, పమ్మీ సాయి, నవీన్ నేని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, నేపథ్య సంగీతం: మణిశర్మ, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఆడిషనల్ డీఓపీ: సన్నీ కూరపాటి, ఎడిటర్: విజయ్ ముక్తవరపు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, , కో ప్రొడ్యూసర్: సమైరా రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, దర్శకత్వం: వేదవ్యాస్, నిర్మాత: చంద్రశేఖర్ మొగుళ్ళ

## ప్రభాస్‌తో ఎకో డైరెక్టర్ ఫోటో

# కొత్త మూవీ చర్చలంటూ హల్‌చల్



ప్రస్తుతం సోషల్ మీడియాలో రెబల్ స్టార్ ప్రభాస్ మరియు మలయాళ సెన్సేషనల్ డైరెక్టర్ దిన్‌జిత్ అయ్యతాన్ కలిసి ఉన్న ఒక ఫోటో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక భారీ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతుందనే వార్తలకు బలం చేకురుస్తుంది. ఇటీవల 'కిష్కింధ కాండం' మరియు 'ఏకో' వంటి విభిన్నమైన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన దిన్‌జిత్, స్వయంగా ప్రభాస్‌ను కలిసిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని, ముఖ్యంగా ఆయన వడ్డించిన రుచికరమైన 'ప్రాన్స్ బిర్యానీ'ని ప్రశంసిస్తూ దిన్‌జిత్ పెట్టిన ఇన్స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ముఖ్యంగా ఈ సమావేశం వెనుక హోంబలే ఫిల్మ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఉండటం గమనార్హం. గతంలోనే హోంబలే సంస్థ ప్రభాస్‌తో మూడు సినిమాల భారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో 'సలార్ 2' కాకుండా, మిగిలిన రెండు చిత్రాల్లో ఒకటి దిన్‌జిత్ దర్శకత్వంలో ఉండే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ టాక్ నడుస్తుంది. విలక్షణమైన థ్రిల్లర్లను తెరకెక్కించడంలో దిన్‌జిత్ సిద్ధహస్తుడు కావడంతో, ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఒక సరికొత్త తరహా కథను ఆయన సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రభాస్ 'ఫౌజీ', 'స్పిరిట్' మరియు 'కల్కి 2' వంటి భారీ ప్రాజెక్టులతో ఎంతో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబో ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుందనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ ఇద్దరి కలయికతో ఒక డిఫరెంట్ సినిమాను చూడవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు.

# త్రిష, విజయ్‌లది వ్యక్తిగత వ్యవహారం నటి ఖుష్బూ కామెంట్




తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రీ కళగం అధినేత విజయ్ మరియు హీరోయిన్ త్రిషల వ్యక్తిగత జీవితంపై నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిష కలిసి ఒకే కారులో రావడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారనే వార్తల మధ్య వీరిద్దరూ కలిసి కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వివాదంపై ఖుష్బూ స్పందిస్తూ.. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని పేర్కొంది. విజయ్, త్రిషల వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉంటుందో తనకు అర్థం కావడం లేదని.. అది వారి పర్సనల్ లైఫ్ అని, దానిని గౌరవించాలని సూచించింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదం ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. ప్రజలు చాలా తెలివైన వారు. ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు అని తెలిపింది. నటులైనా, రాజకీయ నాయకులైనా వారు కూడా మనలాగే సాధారణ మనుషులని, వారి ప్రైవసీని దెబ్బతీయడం సరికాదని ఈ సందర్భంగా ఖుష్బూ చెప్పుకోచ్చింది.



# పవన్ విషయంలో నాకు ఆ స్వార్థం ఉంది: హరీశ్ శంకర్

హరీశ్ శంకర్ దర్శకత్వంలో పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' . ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం పవన్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పాటలు, పోస్టర్‌లతో అంచనాలు పెంచేసిన దర్శకుడు తాజాగా ఓ కామెంట్‌తో వాటిని రెట్టింపు చేశారు.ఉగాది సందర్భంగా మార్చి 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న ఆయన సినిమాకు సంబంధించిన విశేషాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆయన ఈ చిత్రం ఇంటర్వెల్ సీన్ గురించి మాట్లాడారు. పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే ఇది బెస్ట్ ఇంటర్వెల్ సీన్ అవుతుందని చెప్పారు. గతంలో 'గబ్బర్ సింగ్'లో పవన్‌ను చూపించిన తీరు ఒక ఎత్తయితే, ఇందులో అంతకుమించి ఉంటుందని హింట్ ఇచ్చారు.అలాగే పవన్ అంటే తనకు ఎంత అభిమానమో మరోసారి తెలిపారు. 'ఆయన్ని వెండితెరపై అత్యంత పవర్‌ఫుల్‌గా చూపించాలనే స్వార్థం నాకుంది. ఈ సినిమా చూశాక.. పవన్‌ను ఇంత మాస్‌గా హరీశ్ మాత్రమే చూపించగలడని అందరూ అనాలి" అని చెప్పారు. శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలుగా కనిపించనున్న ఈ చిత్రం తాజాగా సెన్సార్ పూర్తి చేసుకుంది. ఎలాంటి కట్స్ లేకుండా యూ/ఏ సర్టిఫికెట్ వచ్చినట్లు చిత్రబృందం ప్రకటించింది.

Publishers & Owner Gunnala lavanya PLOT NO 332/P, ROAD NO 13, KRUSHI NAGAR, MADINAGUDA, MIYAPUR, SERILINGAMPALLY, RANGAREDDY, TELANGANA-500049. RNI: TGTEL/26/A0320. Printers VASISTA PRINTERS, 18-97#306, 3rd loor, Rajini gandha Complex, kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Editor Gunnala Anilreddy Phone 9642844456, 9705043131